


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 30, సెప్టెంబర్ 2023 16 పేజీలు






2వ పేజీలో...

## నేడు జిల్లాలో..

# కేటీఆర్ పర్యటన

**నాలుగు నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

ఐటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యటించనున్నారు. హెలికాప్టర్‌లో మొదట గుబ్బగుర్తికి చేరుకోనున్న కేటీఆర్ అక్కడ అయిల్‌ఫాం ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు.



# నేడు జిల్లాలో కేటీఆర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం ఖమ్మంలో రూ. 1350 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. లకారం ఎన్టీఆర్ పార్కు, అమృత్ పథకం కింద అండర్ గ్రౌడ్ డ్రైయినేజీకి శంకుస్థాపన, త్రీటౌన్ పరిధిలో గోళ్ళపాడు చానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్కులను కేటీఆర్ ప్రారంభిస్తారు. అనంతరం మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, తీగల బ్రిడ్జికి శంకుస్థాపన, విడిఓస్‌కాలనీలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం చేసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఖమ్మం ప్రగతి నివేదన సభలో పాల్గొననున్నారు. వేలాది మంది ప్రజలు పాల్గొనే ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నారు. ఖమ్మం సభ అనంతరం మంత్రి కేటీఆర్ వైరా, భద్రాచలం, సత్తుపల్లి నియోజకవర్గాలలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. భద్రాచలంలో గోదావరి కరకట్టకు రూ. 38 కోట్లతో నిధులు మంజూరైన నేపథ్యంలో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపన, అంబేద్కర్ సెంటర్ నుండి కూనవరం రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు అనంతరం సత్తుపల్లిలో జరిగే అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించిన అనంతరం జరిగే సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తారు.

## ట్రైకార్ యూనిట్లు వారంలో గ్రౌడింగ్ పూర్తి

**ఎల్డిఎం రామిరెడ్డి**

చంద్రుగొండ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త

ఏజెన్సీ మండలాలకు మంజూరైన ట్రైకార్ యూనిట్లు వారం రోజుల్లో గ్రౌడింగ్ పూర్తి అవుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి చెప్పారు. చంద్రుగొండ ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ట్రైకార్ యూనిట్ల గ్రౌడిండ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 344 యూనిట్లు మంజూరయ్యాయని, ఇప్పటి వరక ఉ 150 యూనిట్ల వరకు గ్రౌడిండ్ పూర్తియిందని, మిగిలిన యూనిట్లు వారం రోజుల్లో పూర్తి అవుతాయన్నారు. ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు మండలాలకు వచ్చి లబ్దిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని వారికి మంజూరైన యూనిట్లు గ్రౌండింగ్ చేసే పనుల్లో వేగవంతంగా సాగుతున్నాయన్నారు. చంద్రుగొండ మండలలోని 14 పంచాయతీలకు



21 యూనిట్లు మంజూరయ్యాయని వాటికి సంబంధించిన యూనిట్లు గ్రౌడింగ్ ప్రక్రియ జరుగుతుందని ఎంపిడిఓ రేవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రఘురాం, ఎపిజివి బ్యాంక్‌మేనేజర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. పలుపంచాయతీల నుంచి వచ్చిన లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**: ఎమ్మెల్యే రాములు నాయక్**

**కేటీఆర్ హెలీపాడ్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాములునాయక్**

కొణిజర్ల,సెప్టెంబర్29, ప్రభాతవార్త:

నేడు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుటకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖమంత్రి తారక రామారావు కార్యక్రమాల్లో భాగంగా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ కంపెనీ నిర్మాణం చేపడుతున్న ఆయిల్‌ఫామ్ కంపెనీకి భూమి పూజ చేయుటకు వస్తున్న సందర్భంగా స్థానిక అధికారులు, నాయకులతో కలిసి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ హెలీపాడ్ ప్రాంగణాన్ని, అదేవిధంగా సభా ప్రాంగణాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ నేడు జరగబోయే మంత్రి కెటిఆర్ పర్యటనను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని కోరి, అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరవ



చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో శక్తివంచచన లేకుండా కృషి చేస్తుందని, అందువలనే టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని, కెసిఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములునాయక్‌తో పాటు నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్థాయి కమిటీలపై కలెక్టర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ రిటర్నింగ్ అధికారులు అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసి నిలతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య శుక్ర వారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల నేపథ్యంలో నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన పనులు సమీక్షించు కోవాలని తెలిపారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ కమిటీ, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్‌పోర్ట్, సైబర్ సెక్యూరిటీ కమిటీ, స్వీప్ కమిఈ లా అండ్ ఆర్డర్ సెక్యూరిటీ కమిటీ ఈవీఎం మేనేజ్మెంట్, మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల కమిటీ, బ్యాలెట్ పేపర్ కమిటీ, ఎంసీ ఎంసీ కమిటీ, కమ్యునికేషన్ ప్లాన్, తదితర జిల్లా స్థాయి కమిటీలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన నోడల్ అధికా రులకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల వారిగా ఓటరు నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రత్యేక క్యాంపెనింగ్ చేయ డం ప్రారం భించామని ఓటుహక్కు వినియోగం గురిం చి యువ తీ యువకులు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీను**

కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, సీఐటీయు మండల నాయకులు ఉపతల వెంకన్న డిమాండ్ చేశారు. కామేపల్లి తహశీల్ధార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరంను శుక్రవారం సందర్శించి సంఘీభావంను వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ



పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ఏర్పుల శాంతయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు గోవిందమ్మ, అనసూర్య, బుచ్చమ్మ, నాగమణి, సైదమ్మ, మరియమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కంటే అన్నదానం మిన్న

**టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

పాల్వంచ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త



అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అని టిపిసిసి జనరల్ సెక్రరటీ ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచ పట్టణం కాంట్రాక్టర్లు కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎడవల్లిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎ బ్లాక్ డిలికేట్ చావా వీరయ్య చౌదరి, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు జలీల్, పాల్వంచ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చారి, కమిటీ సభ్యులు కంచర్ల రోజా, సకినాల రాఉమ, జోడూపూడి వెంకటరత్నం, సదం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

పాల్వంచ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



పట్టణంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి నవరాత్రులు ఘనంగా న్విరహించారు. శుక్రవారం వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు చలవాది ప్రకాశ్ మాట్లాడుతూ స్వామి వారికి నిత్యపూజలు, అభిషేకాలు, నైవేద్యాలు పెట్టిన మహిళా సేవాదళ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్, బచ్చు రామ్ కుమార్, దాసరి రాము, మహిళా సేవాదళ్ సభ్యులు పెండ్యాల రోజాలక్ష్మి, చలవాది రాజ్య లక్ష్మి, ఇందిర, బిందు, రాము, ప్రవీణ్, రమేష్, పసుమర్తి మౌనిక, భువన. కల్యాణి, పార్వతి, అశ్విని నిర్మల, తేజ, ఉమ, ధనలక్ష్మి, సుష్మ, వర్తక సంఘం ప్రెసిడెంట్ పెండ్యాల కృష్ణమూర్తి, కొప్పరపు రాము, తాటికండ సురేష్, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చవ్వ సంతోష్, గర్రె శివ, ఉప్పల వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రదీప్, నాగేశ్వరరావు,ఆడెపు నాగరాజు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

చంద్రుగొండ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త

పనికి తగిన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. చద్రుగొండ మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. సమస్యలతఓ కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సాదియా సుల్దానాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయిలూరి రామిరెడ్డి, పెద్దిన్ని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు రుక్మిణి, పుణ్యవతి, రమాదేవి, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రమదానంలో ప్రజలను భాగస్వామ్యులు చేయాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఆదివారం నిర్వహించు మెగా శ్రమదానంలో పంచాయితీలోని ప్రజలను భాగస్వాములు చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో శ్రమదాన కార్యక్రమానికి ఒక రోజు ముందు ఈ నెల 30వ తేదీన మెగా స్వచ్ఛతా శ్రమదానం బ్యానర్, శ్రమదాన కార్యక్రమానికి అవసరమగు పనిముట్లుగా గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. శ్రమదాన కార్యక్రమానికి ఒక గంట ముందు ఉదయం 9గంటల ప్రజలను ఎక్కువ మొత్తంలో ప్రజలను సమీకరించుటకు స్వచ్ఛతా ర్యాలీ తదుపరి స్వచ్ఛ ప్రతిజ్ఞ సూచించారు. ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన ప్రదేశంలో మెగా స్వచ్ఛతా శ్రమదానం నిర్వహించడంతో పాటు గ్రామంలోని ప్రజా ప్రతినిధులందరూ యువకులు, మహిళలు అందరూ మెగా స్వచ్ఛతా శ్రమదానంలో పాల్గొనేలా చూడాలన్నారు. గ్రామ పంచాయితీలో ప్లాస్టిక్స్ ను ఈ ప్రత్యేక డ్రైవ్‌లో సేకరించిన ప్లాస్టిక్స్ ను తొలగించిన పిచ్చి మొక్కలను, ఇతర వ్యర్థాలను సెగ్రిగేషన్ షేడ్, డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయితీ సానిటేషన్ అసెట్స్ అనగా గ్రామ పంచాయితీ ట్రాక్టర్, ట్రాలీ, సేంద్రియ ఎరువు, స్టీల్ బ్యాంక్, క్లాత్ బ్యా గ్లుఉ మొదలగు వాటిని ప్రదర్శించాలన్నారు. అన్ని గ్రామ పంచాయితీల మెగా స్వచ్ఛతా శ్రమదాన ఈవెంట్‌ల వివరాలను, ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణాన్ని వదిలించుకుందాం

## తమిళనాడు రాష్ట్ర ఇంచార్జి పొంగులేటి



**సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కల్వంకుంట్ల కుటుంబ పాలనకు చంద్ర గ్రహణం వీడి శంకరగిరి మాన్యాలు పట్టే రోజులు దగ్గర పడ్డాయని,

బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు రాష్ట్ర ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి జోష్యం చెప్పారు. త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా మాయ మాటలు చెప్పి ప్రజలను మోసగిస్తున్న పాలనకు అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని ఆయన ఆరోపించారు. సత్తుపల్లిలోని శుక్రవారం చెర్రీస్ రెస్టారెంట్‌లో మండల ప్రవాస్ యోజన వర్క్‌షాప్‌కు ముఖ్య అతిధిగా హాజరైన పొంగులేటి పై విధంగా అన్నారు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా పథకాలకు శంకుస్థాపనల పేరుతో మంత్రి కేటీఆర్ ఖమ్మం, సత్తుపలిన పర్యటనకు వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గతంలో ఖమ్మం, సత్తుపల్లి వచ్చిన మంత్రి కేటీఆర్ ప్రజలకు ఎన్ని వాగ్దానాలు చేశావో , ఎన్ని అమలు చేశావో లెక్క చెప్పాలని ఆయన ప్రశ్నించారు. భారత దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ 18 కోట్లు సభ్యత్వంతో పెద్ద పార్టీగా అవతరించిందని, పలు దేశాల అధ్యక్షులు మోడీని మెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. దేశంలో 175 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఇందులో 11 కోట్లు వాష్ రూమ్‌లు నిర్మించామని, 9. 75 కోట్ల గ్యాస్ బండలను మహిళలకు అ ందించామని, రూ. 6 వేలు రైతు బంధుకు అందించి రైతు పక్షపతిగా మోడీ నిలిచారని సుధాకర్‌రెడ్డి అన్నారు. ఖమ్మంలో జరగిన హోం మంత్రి హమిద్‌షా సమావేశంలో 70 వేల మంది పాల్గొన్నారని, ఇది బీఆర్ఎస్ పార్టీకి చెంప పెట్టుగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవంగా ఉంటూ బీజేపీ రాష్ట్రంలో విజయం సాధిస్తుదని, నిర్మాణాత్మకంగా ఇంటింటికి తిరిగి బీజేపీ పథకాలను వివరించాలని ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు సుధాకర్ రెడ్డి సూచించారు. గృహలక్ష్మి పేరుతో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో ప్రజలను ఇప్పటి వరకు మోసం చేసిందని, మళ్లీ గృహలక్ష్మీ పేరుతో మరో సారి మోసం చేయడానికి ముందుకు వస్తుందని ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ. రమేష్, ఉప్పల శాంత, దొంగల సత్యనారాయణ, కూసంపూడి రవీంధ్ర, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, లోక్ సభ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలిరంగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి లోకేష్, కిషాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బాస్కర్ని వీరంరాజు, ఉపాధ్యక్షులు వై, సుదాకర్, సుదర్శన్; మధుసుధన్‌రావు, మిశ్రా, మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు రామారావు, పాలకొల్లు శ్రీనివాస్, నర్సింహారావు, నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నియామకం



**సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అ భ్యర్థిని గెలిపించడం కోసం మహిళలు

ఇప్పటి నుండే ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందినటువంటి పార్టీ అనుబంధ మహిళా మండల అధ్యక్షురాళ్లను ఆమె శుక్రవారం నియమించి నియమాక పత్రాలు అందజేశారు. అంనతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సౌజన్య మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల మహిళా కాంగ్రెస్ కమిటీలు, గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మహిళా సమస్యల గురించి చర్చిండంతో పాటు పార్టీ విధి విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మహిళా మండలి అధ్యక్షురాళ్లను ప్రకటించారు. సత్తుపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కనపర్తి కుమారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దొంతు సరోజ, వేంసూరు మండల అధ్యక్షురాలిగా కిన్నెర భూలక్ష్మీలను నియమించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ మహిళా కాంగ్రెస్; ఏఐసిసి పరిశీలకురాలు అమర్ జహబేగ్ హాజరు కాగా, నూతనంగా ఎన్నికైన మహిళా అధ్యక్షురాళ్లకు మాజీ టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్ర శేఖర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొ్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, మండల యూత్ అధ్యక్షులు తోట రాజేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణ కుమారి, రాజేశ్వరి, భవానీ, కృష్ణ వేణి, గీత, అంజమ్మ తదితరులు నియోజకవర్గంలో ఆయా మండలపార్టీర అధ్యక్షులు పాల్గొన్నారు.

## 2 నుంచి సింగరేణి రైలు పున: ప్రారంభం



**కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే స్టేషన్ ద్వారా అక్టోబర్ 2వ తేదీ నుండి సింగరేణి రైలు పున: ప్రారంభం అవుతుందని రైల్వే వర్గాలు తెలిపారు. ఇటీవల బలహర్ష నుండి కాజీపేట మూడో రైల్వే మార్గం పనులు పూర్తి కాగా ఈ నెల 26, 27వతేదీలలో కమిషనర్ ఆఫ్ రైల్వే సెఫ్టీ డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం తనిఖీ చేశారు. ట్రైలర్ రన్ విజయవంతం కావడంతో ఉన్నతాధికారులు గురువారం నుండి ఈ మార్గంలో రద్దు అయిన రైళ్ళు ప్రారంభిం చారు. 3నెలలుగా రద్దయిన సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు నడిచే సింగరేని రైలు కూడా అక్టోబర్ 2 నుండి తిరిగి ప్రారంబిస్తారని రైల్వే అధికారులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదకరంగా మారిన బిటిపిఎస్ ప్రదాన రహదారి



**మణుగూరు రూరల్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బిటిపిఎస్ ప్రదాన రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మృత్యు రహదారిగా మారింది. రోడ్డు ఎక్కడ చూసిన గుంతల మయంగా ఉండటంతో ప్రతి రోజు వాహనదారులు ప్రమాదాల కు గురవుతున్నారు. అంతేకాకుండా బిటిపిఎస్‌కు బొగ్గును సరఫరా చేసే లారీలు,ఇసుక లారీల అతివేగంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ మార్గం గుండా వెళ్ళాలంటే వాహనదారులు భయంతో వణికిపోతున్నారు. శుక్రవారం మండలంలోని సాంబాయిగూడెం గ్రామంలో మణుగూరు నుండి బిటిపిఎస్‌కు బొగ్గు లోడుతో వెళ్లుతున్న టిప్పర్ అతివేగం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కడ ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

## అడవి బర్రెను వేటాడిన సంఘటనలో ఎనిమిది మందిపై కేసు నమోదు



**గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** అడవి బర్రెను వేటాడిన సంఘటనలో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు కాచనపల్లి అటవీ క్షేత్రాధికారి దీపిక శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని బాటన్న నగర్ గ్రామానికి చెందిన పి జోగయ్య, పి ఇడమయ్య, ఎం లాలయ్య, పి నందయ్య, యు రాంమ్‌లాల్, పి భీమయ్య, టి వెంకటకుమార్, టి కాంతారావు లను వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కాచనపల్లి రేంజ్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు విచారణలో డిప్యుటీ రేంజర్, సుక్కి, బీటాఫీసర్ రామస్వామి పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, సెప్టెంబర్ 29ప్రభాతవార్త :** సింగరేణి మండలం టేకులగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ సువర్ణపాక అనసూర్య భర్త సువర్ణపాక లక్ష్మీనర్సు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం టేకులగూడెంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ,ఎస్సై పుష్పాల రామారావు మండల బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్‌లు భౌతికకాయాన్ని సంరద్శించి నివాళులర్పించారు. పంచాయితీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుఫాకుల నాగేశ్వరరావు, వై ప్రకాష్, పీవోడబ్ల్యు ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శులు వై జానీకి, కె సారంగపాణి, కోయల శ్రీనివాస్, కంచెల శ్రీనివాసరెడ్డి, దిశకమిటి సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, ఉప సర్పంచ్ ఢిల్లీ లక్ష్మీ, ఉప సర్పంచ్ రాము, సీపీఐ ఎంఎల్ నాయకులు గుమ్మడి సందీప్, రాకేష్, తేజ్యానాయక్, సక్రు, బండారి వీరాస్వామి, ఎట్టి రవి, దొనకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్‌కు భద్రాచలం వచ్చే నైతిక హక్కు లేదు

**-పదేళ్ల కాలంలో కేటీఆర్ మంత్రి ఉండి భద్రాచల ప్రాంత అభివృద్ధి కోసం ఏమైనా ప్రయత్నం చేసిండా**

**-భద్రాచలం వస్తున్న చిన్న సారుకు, పెద్ద సారు ఇచ్చిన హామీలు యాదికున్నయా...?**

**-శంకుస్థాపనలు మరొకసారి ప్రజలను మోసం చేసేందుకేనా..?**

**-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం ప్రభాతవార్త:




శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో భద్రాచలంలో శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. భద్రాచలం వస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకి, భద్రాచలం అభివృద్ధిపై సీఎం హోదాలో నీ తండ్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలకు భద్రాచలం వస్తున్న నువ్వే సమాధానం చెప్పాలని అన్నారు. గత 9 ఎండ్లలో భద్రాచలం అభివృద్ధిపై బీఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి పట్ల భద్రాచలం ప్రజలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. మీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి భద్రాచల ప్రాంత అభివృద్ధికి మీరు వెచ్చించిన నిధుల గురించి కేటీఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలని, వరదల సమయంలో ఇక్కడికి వచ్చిన మీ తండ్రి సీఎం కేసీఆర్ కరకట్ట నిర్మాణానికి ప్రకటించిన 1000 కోట్లు సంగతిపై చెవప్పాలని, భద్రాచలం అభివృద్ధి కోరుతూ ఆంధ్రలో కలిపిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని భద్రాచల ప్రజలు, ప్రజాప్రతినిధి చేస్తున్న పోరాటానికి కేటీఆర్ సమాధానం చెప్పాలని, గోదావరి వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎత్తైన ప్రదేశంలో కట్టిస్తామన్నారు. ఈ సమస్యలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని, శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణానికి తలంబ్రాలు ముఖం చాటేస్తూ, రాముని ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న నీ తండ్రి సీఎం కేసీఆర్ ప్రవర్తనపై కేటీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. నేడు మీరు హడావిడిగా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రాచల ప్రజల ఓట్లు దండుకునేందుకు ఈ శంకుస్థాపనలు ఆర్భాటాలు తుప్ప, భద్రాచల ప్రాంతానికి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఆలోచన లేదని ప్రజలే అంటున్నారని అన్నారు. రాబోయే రాష్ట్ర ఎన్నికలలో భద్రాచలంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో మాయమాటల కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్ద దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, టీపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బత్తుల తిరుపతయ్య, బందం శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు, ఆయాలు భిక్షాటన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు, సమ్మె బాటను పట్టారు. కాగా శుక్రవారం లక్ష్మీనగరం గ్రామంలో భిక్షాటన చేస్తూ తమ నిరసననగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకురాలు కమలాదేవి, ఏఐటీయూసీ నాయకురాలు రత్నకుమారి మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బెన్‌ఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని, గత 19 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలవకుండా కళ్ళు ఉన్నా .. చూసి చూడనట్లుగా .. చెవులు ఉన్నా విని విననట్లుగా వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీలు, ఆయాలతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారు దుయ్యబట్టారు. గజలక్ష్మి, కృష్ణవేణి, విజయ, రమణ, లక్ష్మి, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనను భద్రాద్రి ప్రజలు వ్యతిరేకించాలి

**-కేటీఆర్ పర్యటన అభివృద్ధి కోసం కాదు, ఓట్ల కోసం సీట్ల కోసం**

**-మంత్రి కేటీఆర్ పర్యటనను ప్రజల పక్షాన సిపిఐ వ్యతిరేకిస్తుంది**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

30వ తేదీన భద్రాచలం పర్యటనకు వస్తున్న రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను ప్రజల పక్షాన సిపిఐ వ్యతిరేకిస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల కాలంలో భద్రాచలం అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఎన్నికల్లో ఓట్లు, సీట్లు కోసమే హడావుడిగా శంకుస్థాపనలు ఆర్భాటాలు చేస్తున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రామాలయం అభివృద్ధికి వంద కోట్లు, భద్రాచలం గోదావరి వరదల సందర్భంగా కరకట్టల నిర్మాణానికి రూ.1000కోట్లు ప్రకటించిన నిధులు తీసుకొని రావాలని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న వలస ఆదివాసుల ఓట్లు కావాలి కాఈన వలస ఆదివాసులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారనిఅన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల నరసింహులు, ఎస్‌వివిఎస్ నాయుడు, గుంజ ఏడుకొండలు, గుంజ బాబు, చాడ శోభన్‌బాబు, నాని పల్లి శ్రీను, మురా డానియల్ ప్రదీప్, మారెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ మృతిపై వైద్యాధికారులు విచారణ

**-చికిత్స నిర్వహించిన ఆర్ఎంపీ, క్లీనిక్‌ను సీజ్ చేసిన అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తుర్రం సరోజిని ఆర్ఎంపీ వైద్యం వికటించి మృతిచెందడంపై జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం విచారణ చేశారు. మృతురాలు సరోజిని కుటుంబాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిని స్పందన ,అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు మృతురాలు సరోజినికు వైద్య చికిత్సలు అందించిన లక్ష్మీనగరంలోని ఒక ఆర్ఎంపీ వైద్యుడికి చెందిన క్లీనిక్‌ను సీజ్ చేశారు. అనంతరం లక్ష్మీనగరం, ములకపాడు గ్రామాలలో ఆర్ఎంపీ,పీఎంపీ క్లీనిక్‌లను, ప్రైవేటు ల్యాబులను తనిఖీ చేశారు. లక్ష్మీనగరంలో ఉన్న ప్రైవేటు ల్యాబులకు ఎటువంటి అనుమతి పత్రాలు ల్యాబ్ యజమానులు చూపించక పోవడంతో మూడు రోజుల్లో అనుమతి పత్రాలు చూపించాల్సిందిగా సమయాన్ని కేటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆర్ఎంపీ, పీఎంపీలు, పరిమితికి మించి వైద్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి హెచ్చరించారు. జ్వరం సోకిన ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు, ఆర్ఎంపీల దగ్గరికి వెళ్ళవద్దని, సమీపంలో ఉన్న పీహెచ్‌సీకు రావాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యూవో హనుమంతు, సూపర్‌వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, పలువురు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీలు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలి: టీపీటీఎఫ్

భద్రాచలం ప్రభాతవార్త:



శుక్రవారం గిరిజన సంక్షేమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సర్వీస్ నిబంధనల సవరణ ఉత్తర్వులను రూపొందించి, వెంటనే బదిలీలు పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బటూరి రాజు ఉపాధ్యా దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారిలు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం మండలంలో వివిధ పాఠశాలలో సభ్యత్వం క్యాంపెయిన్ నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ.. జీఓ 317 అమలై ఒకటిన్నర సంవత్సరములు అవుతున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనల సవరణ ఉత్తర్వులు, నియామక అధికారుల సవరణ ఉత్తర్వులు రూపొందించబడకపోవడం విచారకరమని అన్నారు. అన్ని శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గత 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న గిరిజన సిఆర్టిలను రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమని, వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులను నియమించాలని, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు పిఆర్సి బకాయిలను విడుదల చేయాలని, రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల స్కేల్‌లను వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సమయ పాలన లేని విద్యుత్ అధికారులు, ఉద్యోగులు

**- కార్యాలయం చుట్టూ జనం ప్రదక్షిణలు**
**-సమాచార బోర్డు లేని వైనం**

*బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు సమయ పాలన



పాటించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యుత్ వినియోగదారులు వాపోతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్యలపై కార్యాలయం వద్ద పడికాపులు కాస్తున్నారు. విద్యుత్ అధికారులకు, ఉద్యోగులకు ఫోను చేయాలంటే కనీసం సమాచార బోర్డు లేకపోవడంతో సమాచారం ఇచ్చే వారు లేక మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని రాజు అనే వ్యక్తికి రెండు ఫ్యాన్లు, రెండు లైట్లు మాత్రమే ఉన్నాయని, గత ఆరు నెలలుగా రూ.1800 పైన బిల్లు వస్తుందని, ,మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా



సమస్య పరిష్కరించడం లేదని తెలిపాడు. అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ మీటర్‌ను ల్యాబ్‌కు పంపిస్తామని, ఈ ఒక్క మీటరే కాకుండా మండలంలో ఇలాంటి మీటర్లు 10 వచ్చినపుడు ఈ మీటరును కలిపి పంపిస్తామని , అప్పటి వరకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సిందేనని వింత సమాధానాలు చెపుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేస్తున్నా అధికారుల తీసుకోవడం లేదని, ఇంటివద్దకు వచ్చినపుడు తీసుకుంటామని చెపుతున్నట్లు వినియోగదారుడు రాజు తెలిపాడు. అదేవిధంగా మండల కేంద్రంలోని వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి కొడినద న ఎలులగా విద్యుత్ బకాయి ఉండదంతఓ సంబంధిత ఉద్యోగులను ఒకపూట గడువు ఇవ్వాలని వేడుకునాన కనికరించకుండా విద్యుత్ కనెక్షన్ తొలగించారన్నాడు. మరోకరి ఇంటికి బకాయి ఉన్నప్పటికీ రెండు రోజులు గడువు ఇచ్చారని ఈవిధంగా వివక్ష చూపుతూ మానసికంగా బాధించారి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎస్సీ , ఎస్టీ కాలనీల్లో విద్యుత్ మర్మతులు, ఇతర పనులకు వేరొక ప్రాంతాలకు మళ్లించి పెద్దఎత్తున అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల విద్యుత్




కార్యాలయాన్ని విద్యుత్ కార్యాలయాన్ని, విద్యుత్ ఉద్యోగులను గాడిన పెట్టి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన

**తెగుళ్ళ నివారణ పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన**

*కామేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం గోవింద్రాల, కొండాయిగూడెం గ్రామాల్లో ఖమ్మం అర్బన్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు బి.తారాదేవి, భాస్కర్,కృషి విజ్ఞాన కేంద్రం, వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, డాక్టర్ వి.చైతన్య శుక్రవారం పర్యటించి మిరప, పత్తి, వరి పంటల్లో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ళ నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు.

మిరప :.... ప్రస్తుతం శాఖీయ పూత దశలో ఉన్న మిరపలో కింది ముడత, పోగాకు లద్దె పురుగు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు, జెమిని వైరస్‌ను గమనించడం జరిగింది.ముడత నివారణకు ప్రొపర్ గైట్ 2.5మిలీ లేదా స్పైరోమెసిఫెన్ 1మిలి లేదా ఫెనోజాక్విన్ 2మిలి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పోగాకు లద్దె పురుగు నివారణ థయోడికార్బ్ 1గ్రామ లేదా నోవాల్యురోన్ 0.75 మిలీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.41గ్రామ ఇండోక్సోకోర్బ్ ఏ.8 మిలీ, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు, కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాము + 1గ్రా స్ట్రెప్టోసైక్లిన్ 10లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, కోయినోఫోర్మ కొమ్మ కుళ్ళు తెగులు నివారణకు, కాపర్ ఆక్సీక్లోరైడ్ స్ట్రెప్టోసైక్లిల్ 10లీటర్ల నీటికి లేదా పైరో క్లోస్ట్రోనిన్+ మెటిరోమ్ 3గ్రా, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, జెమిని వైరస్‌ను వ్యాప్తి చెందెటువంటి తెల్లదోమ నివారణకు వేపనూనె 1500పి.పియమ్ 5మిలీ లీటరు నీటికి లేదా 5శాతం వేప గింజల కషాయం పిచికారి చేయాలని అన్నారు.గట్ల మీద వైరస్ క్రిములను స్తోవరాలైన కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోవాలని, ఎకరానికి 15 లేదా 20 పసుపు రంగు జిగురు అట్టలు పెట్టాలని, తెల్లదోమ నివారణకు సస్యరక్షణ మందులు పైరి ప్రొక్సిఫెన్ 1.5మిలి లేదా పైరి ప్రొక్సిఫెన్ + ఫ్రోపోత్రిన్ 1మిలీ లేదా ఫెన్‌ఫ్రోపోత్రిల్ 0.5మిలీ, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ప్రస్తుతం గులాబిరంగు పురుగు ఉధృతి గమనించినందున నివారణ చర్యలు చేయాలని, గులాబిరంగు పురు నివారణకుగాను క్వినాల్‌ఫాస్ 2.0మిలీ, లేదా దయోడికార్బ్ 1.5గ్రామ లేదా ప్రొఫెనోఫాస్ 2మిలీ లేదా క్లోర్‌పైరిఫాస్ 2.5 మిలీ లేదా ఇయమోమెక్టిన్ బెంజోమిట్ 0.5 గ్రామ లేదా సైనిటూరో 0.9 మిలీ లీటరు నీటికి కలిసి పిచికారి చేయాలని, చివరి దశలో నైవర్‌మెథైన్ 1మిలీ లేదా లామాల్ల సెహాలోత్రిన్1మిలీ లేదా థయొనిలదాక్సోమ్ + లామాల్ల సహాలోత్రిన్ 0.4 మిలీ లేదా ప్రొఫినోఫాస్ + సైపర్‌మెత్రిన్ 2మిలీ లీటరు నీటికి పిచికారి చేయాలన్నారు.

వరి : .... ప్రస్తుతం పిలక నుంచి దశచ్చి చేసే దశలో ఉంది.ఆకు ముడత ఆశిస్తున్నట్లు గమనించటం జరిగింది.ఆకు ముడత నివారణకు పిలక దశలో క్లోరిపైరిఫాస్ 50మిలీ 1.6మిలీ లేక విసిమెట్ 75 ఎస్‌పి 1.5 గ్రామ పోటిుకు దశలో కార్బాప్‌హైడ్రోక్లోరైడ్ 50ఎస్‌పి 2గ్రాము లేదా క్లోరంట్రనిలిప్రోల్ 18.5 ఎస్‌పి 0.3మిలీ లేదా క్లూబెండమైడ్ 20డబ్ల్యుజి 0.25గ్రామ లేదా ఫ్లూబెండమైడ్ లేదా ఎస్‌పి ఏ.1 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

## వైభవంగా గణేషుని శోభాయాత్ర



*బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

బోనకల్ గ్రామంలో జై గజానన యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ దగ్గరలోని మోర్ల మహేశ్వరరావు ఇంటివద్ద గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి శోభాయాత్రను మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ, తెల్లాకుల శ్రీనివాస్, ఉప్పర శ్రీను, మోర్ల మహేశ్వరరావు, మోర్ల నర్సింహారావు, మంద నాగయ్య, సంతకాల ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ యాత్ర గ్రామంలోని అన్ని వీధుల గుండా సాగింది. అనంతరం కోటి లింగాలలోని మున్నేరులో నిజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉప్పర గోపి, మనోజ్, గోపి, మహేష్, విజయ్ ప్రకాష్, అనిల్, చరణ్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*



మండలం భీమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు బాగుపడ్డాయని, సీఎం కేసీఆర్ ఇస్తున్న కోట్ల రూపాయలు నిధులతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించిన దాత వెంకట రెడ్డిని కమల్‌రాజు ఘనంగా సన్మానించారు. గొప్ప దాతృత్వం కలిగిన వెంకటరెడ్డి సేవలు భీమవరం గ్రామ ప్రజలు మరువలేనివి అని కమల్‌రాజు అన్నారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శీలం, జయలక్ష్మిని వారి సీట్లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.




## బోనకల్ కళాశాలలో ఇంటర్ విద్యాశాఖాధికారి తనిఖీ



*బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ వివరాలు, స్టాఫ్ మరియు విద్యార్థుల హాజరు వివరాలును అడిగి తెలుసుకున్నారు. తరగతిలోని విద్యార్థుల నుంచి పాఠ్యాంశాల బోధన, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టి కళాశాల పేరు నిలబెట్టాలని కోరారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థుల హాజరు శాతం మెరుగు పరచాలని సూచించారు. పలు రికార్డులుతనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల లైబ్రరిని సందర్శించి అక్కడి పుస్తకాలు పరిశీలించి లైబ్రేరియన్ ఎన్.ప్రసాద్ బాబును అభినందించారు. గత ఏడాది మంచి ఫలితాలు రాబట్టి ఎక్కువ మంది సైన్సు విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసి, అగ్రికల్చర్ బిఎస్సీ సీట్లు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ను , సిబ్బందిని అభినందించారు.

## ఆళ్లపాడు జడ్‌పి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



*బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడు గ్రామంలోని కూరాకుల వెంకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిలారు జ్యోతి సౌజన్యంతో గ్లాసులు, ప్లేట్లు, నోట్‌బుక్స్ శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు సిరిమామిళ్ల సాయిబాబా జ్ఞాపకార్థంతో చిరుమామిళ్ల ప్రదీప్ ఇచ్చిన ప్లేట్లు పంపిణీ చేశారు. ఇటీవల ఆళ్లపాడు పూర్వ విద్యార్థి కిలారు జ్యోతికి ఇటీవల ఉత్తమ అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు కోరిక మేరకు హెచ్ఎం శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్లేట్లు, గ్లాసులు, నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అవలంబించి ఉన్నత చదువులు చదవాలని కోరారు. మాజీ సర్పంచ్ పారా లక్ష్మి నారాయణ, పాఠశాలలు మాట్లాడుతూ పాఠశాలకు ఒక చరిత్ర ఉందని, విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ బండిపుల్లయ్య, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, రిటైర్డు హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయి సమావేశం

*బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని పెద్దబీరవల్లి గ్రామంలో జరిగిన బూత్‌స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ సాధించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండలాధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు, నారాయణపురం సొసైటీ వైస్ ప్రెసిడంఎట్ కరివేద సుధాకర్‌రావు, పెద్దబీరవల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఎనమద్ది శ్రీనివాసరావు, రెడ్డిబోయిన ఉద్దండు, దేగలబాబు, ఉసికల సురేష్, పిట్టల రామారావు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- అంగన్‌వాడీలకు రూ.26 వేల వేతనం చెల్లించాలి
- బీఎస్పీ అధికారంలోకి వచ్చాక రూ.30 వేలు చెల్లిస్తాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరిగా ఉండటం సరికాదని, వారి న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బహుజన్ సేమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 19వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు బస్టాండ్ సెంటర్‌లోని చిల్డ్రన్ పార్కు వద్ద, కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలచే ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకఉంటుందని, కనీస వేతనం అందక అంగన్‌వాడీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంగన్‌వాడలను వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుదినద చెప్పి బీఎస్పీకి పట్టం కట్టాలని, బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి రూ.30 వేలు వేతనం అందిస్తామని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు నిరంజన్‌కుమార్, అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగుల రవికుమార్, అల్లకొండ శరత్, కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి గోపి, హరికృష్ణ పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల్లో అన్నదానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*



గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గణేష్ మంటపాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. రుద్రంపూర్, ధన్బాద్ పంచాయతీ పరిధిలోని, ఎంహెచ్ కాలనీ, నాళ్ల ఏరియా, ధన్బాద్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, నిమ్మల రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డి, సకినాల సమ్మయ్య, చిరంజీవి, జక్కుల సత్యనారాయణ, నిమ్మల సాగర్, ప్రసాద్, భాస్కర్, సతీస్, నాలేరియా గుడి సభ్యులు ఓదయ్య, డాన్ శ్రీను, నరసయ్య, ధన్బాద్ గుడి సభ్యులు కుమార్, ఓదేలు, రవీందర్, చెరిపల్లి శ్రీనివాస్, రాజేశ్వరరావు, రవి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంట్రాక్టు కార్మికులకు ఓటుహక్కు కల్పించాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాంట్రాక్టు కార్మికులకు ఓటుహక్కు కల్పించాలని, 2022-23 ఆర్థిక సంవత్సరం లాభాలు నుంచి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా 30 శాతం లాభాలు ప్రకటించి సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బంగ్లోస్ ఏరియాలో జరిగిన గేట్ మీటింగ్‌లో కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడినడ నిర్మల, ఎడ్ల రాజేష్, గుర్రం సృజన్, పిట్టల శేఖర్, మందా అజయ్, రంజిత్, విజయ్‌లు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన జూలూరుపాడులో పబ్లిక్ టాయిలెట్ షెల్టర్ ఏర్పాటు చేయకుంటే నిరవధిక దీక్షకు దిగుతామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా అన్నారు. మండలంలో ఉన్న 40 వేల మంది పాపలేషన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అనేకసార్లు ఉన్నతాధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు మంత్రి అజయ్‌కుమార్, ఎంఆర్‌వోకు, కలెక్టర్‌కు సమస్యను తెలియజేసిన ఇంతవరకు పట్టించుకోలేదని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై దృష్టి సారించి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష చేయడం తప్పదని అన్నారు.

## మహ్మద్ ప్రవక్త సర్వమానవాళికి ఆదర్శనీయుడు

- పాల్వంచలో శాంతిర్యాలీ

*పాల్వంచ, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*



మ హ్మద్ ప్రవక్త సర్వమానవాళికి ఆదర్శనీయుడని, ఆయన చూపిన మార్గాలు ఆచరణీయమని స్థానిక షాదీఖానా, ఉర్దూఘర్ చైర్మన్, జామే మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఫయాజ్ ఉల్ హాసన్ అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాదున్నబీ సందర్భంగా శుక్రవారం పట్టణంలో మార్కెజ్ ఆహెల్ సున్నత్‌వాల్ జమాతే ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక జామే మసీద్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ అబునదల్‌కలాం టవర్, శాస్త్రీ రోడ్, అప్సరా సెంటర్, రాజీవ్‌గాంధీ రోడ్, కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, ములకలపల్లి క్రాస్‌రోడ్ వద్ద యూ టర్న్ తీసుకొని అంబేద్కర్ సెంటర్, కేఎస్‌పీ రోడ్, నటరాజ్ సెంటర్‌ల మీదుగా ప్రదర్శన తిరిగి జామే మసీద్‌కు చేరుకుంది. శుక్రవారం కావడంతో పట్టణ పరిధిలోని పలు మసీదులకు చెందిన ముస్లీం సోదరులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సర్పరాజ్ ఆలం ఖాద్రీ, ఎండీ ఇబ్రహీం ఖురేషి, ఎస్కే మీరా సాహెబ్, రఫీయుద్దీన్, ఇమ్రాన్ రాజా, నవేద, కుషర్ అహ్మద్, జైనుల్లా బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



*జూలూరుపాడు, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. జోనల్ స్థాయి క్రీడల్లో జూనియర్, సీనియర్ బాలుర, బాలికల కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శారద, ఎంపీడీవో, జెడ్పీటీసీ కళావతి, సర్పంచి విజయ, ఎస్ఎంసీ చైర్మన్ మందా ప్రశాంతి, జూలూరుపాడు ఎంపీటీసీ సభ్యులు పెండ్యాల రాజశేఖర్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

*పాల్వంచ, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:*



అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వ్యక్తికి ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ పాల్వంచ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పాల్వంచ వెంగళరావు కాలనీ నివాసి అయిన రమేష్ అనే వ్యకినతకి మెదడుకు రక్తం చేరే నరాలలో సమస్య ఏర్పడటం వల్ల కాళ్లు చేతులు పడిపోయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న క్లబ్ అధ్యక్షుడు చేపూరి బ్రహ్మాచారీ రూ.5 వేలు నగదును అందించారు. అరుద్ర సత్యనారాయణ, మాడిశెట్టి రాజమనోహర్, పుట్టా నాగేశ్వరరావు, కాటా నవీన్, నారాయణలు పాల్గొన్నారు.

## గొందిగూడెం ఆశ్రమపాఠశాలలో జోనల్‌స్థాయి క్రీడాపోటీలు

*అశ్వాపురం, సెప్టెంబర్29, ప్రభాతవార్త.*

మణుగూరు-అశ్వాపురం పాఠశాలల జోనల్ స్థాయి క్రీడలను శుక్రవారం గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. విద్యార్థులకు క్రీడల్లో కబడ్డీ,వాలీబాల్,ఖోఖో పోటీలు మరియు అథ్లెటిక్స్ విభాగంలో 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్ల పరుగుపందెం నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార ్యక్రమంలో అశ్వాపురం ఇంచార్జ్ ఎంఈఓ వీరస్వామి, గొందిగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోడిగ రామారావు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.



# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ : ఎడవల్లి కృష్ణ

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలంలోని రేగులగూడెం, చంద్రాలగూడెం, తుమ్మలగూడెం తదితర గ్రామాల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రచారం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియా గాంధీ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాల నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడం కోసం ఆరు గ్యారెంటీలను తుక్కుగూడలో తెలంగాణ విజయభేరి సభలో ప్రకటించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆరు పథకాలను అమలు చేస్తారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం మహాలక్ష్మీ పథకం ద్వారా పేద మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇళ్లులేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు సాయం, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, చేయూత పథకం కింద నెలకు రూ.4 వేలు పింఛన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న గౌడ్, కట్టా సోమయ్య, చారి, గుండా శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వరరావు, కొర్స బాబు పాల్గొన్నారు.






## వచ్చేనెల 5 నుంచి ఎస్ఏ1 పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: జిల్లాలో వచ్చేనెల 5వ తేదీ నుంచి 1వ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఏ1 (సమ్మేటీవ్ అసేస్మెంట్) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 5 నుంచి 11వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని డీఈవో వెంకటేశ్వరచారీ తెలిపారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 6,7 తరగతుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 8వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు, 9,10 తరగతుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు ఉంటాయని, సంబంధిత హెచ్ఎంలు ఆయా కీ సెంటర్లు (ఎంఆర్సీలు) నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు ప్రశ్నాపత్రాలు పొందాలని, అదనపు సమాచారం కోసం ఏసీజీఈ మాధవరావు (9989027943) నంబర్‌కు సంప్రదించాలని కోరారు.



## నవంబర్ 30వ తేదీ వరకు ఎన్ఎంఎంఎస్‌కు ధరఖాస్తులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ (ఎన్ఎంఎంఎస్) కోసం నోటిఫికేషన్ విడుదలైందని డీఈవో వెంకటేశ్వర చారీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ విద్యార్థులు మార్కుల శాతం (7వ తరగతిలో వచ్చిన) ఆధారంగా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ధరఖాస్తులతో పాటు గత ఏడాది ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌సిప్‌కు ఎన్నికైన విద్యార్థులు నవంబర్ 30వ తేదీ వరకు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. వివరాలకు మాధవరావు (ఏసీజీఈ) 9989027943 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రేపు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు 2023 అక్టోబర్ 1న పురస్కరించుకొని జిల్లాలోని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి సహకారంతో జిల్లా కార్యాలయంలో సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు డీడబ్ల్యూవో విజేత తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యులతో (కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు, మైనార్టీ తీరిన మనవళ్ళు, మనుమరాళ్లు) తో పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

## అన్ని దానాలకెల్లా అన్నదానం మిన్న : కొత్వాల

పాల్వంచ, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: అన్ని దానాలకెల్లా అన్నదానం మిన్న అని, ప్రతీ ఒకనకరూ తమ సంపాదనలో కొంత దానధర్మాలు చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం శుక్రవారం నవభారత్ రాజీవ్‌నగరన యూత్ ఆధ్వర్యంలో మంటపం వద్ద అన్నదానం నిర్వహించారు. తురిమెళ్ల సతీష్, భూసాని తేజ, వీరన్న, రాంబాబు, వెలిశాల బన్నీ, ఆలకుంట దేవేందర్, వల్లపు వెంకటేష్, శ్రీరాం రాకేష్, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.



## పారితోషికాలు వద్దు

### ఫిక్సుడ్ వేతనాలు రూ.18 వేలు ఇవ్వండి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:



పారితోషికాలు వద్దు.. ఫిక్సుడ్ వేతనాలు రూ.18 వేలు ఇవ్వాలంటూ ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్కు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజుకు చేరుకుంది. 5వ రోజు సమ్మెలో భాగంగా వంటావార్పుతో నిరసన తెలిపారు. ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి నశించాలని, ఆశాల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని, పారితోషికం మాకొద్దు... ఫిక్సుడ్ వేతనం కావాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు సంఘం కార్యదర్శి జయమ్మ, ఎం.లక్ష్మీ, మనీలా, దేవీ, వసంత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగాకిరణ్ జన్మదిన వేడుకలు

పాల్వంచ, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు మానుపూరి ప్రభాకర్ కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, ప్రభాకర్, రాపాక రమేష్, కటికల రంజిత్, గంగపూరి దుర్గాప్రసాద్, అలువాల సందీప్, బొమ్మినేని క్రాంతి, తాటికొండ కల్యాణ్, ధరావత్ నరేష్‌లు పాల్గొన్నారు.



## ముగిసిన కంపెనీస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

### - విజేతగా ఆర్జీ1, ఆర్జీ2 ఏరియా జట్టు

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా 2023-24 ఆర్థిక సంవత్సరానికి డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ స్పోర్ట్స్‌లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో కొత్తగూడెం కార్పోరేట్-ఏరియా జట్టుకు రామగుండం 1-2 ఏరియా జట్ల మధ్య పోటీపడగా ఇందులో ఆర్జీ1-2 ఏరియా జట్టు విజేతగా నిలిచింది. వీరిని ఏరియా జీఎం శాలెంరాజు బహుమతులు అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జీవీ కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, ఏజీఎం సివిల్ రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు ఎండీ రజాక్, గట్టయ్య, బిక్షపతి, విజయగిరి శ్రీనివాస్, మొగిలిపాక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం

### - ప్రారంభించిన ఎస్సై భట్టు పురుషోత్తం

జూలూరుపాడు, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త: మండలంలోని పాపకొల్లు గ్రామంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా జూలూరుపాడు ఎస్సై భట్టు పురుషోత్తం, గణేష్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సకలశుభ ప్రదాతకు వీడ్కోలు వందనం గణనాధుని వీడ్కోలు పలుకుతూ చేసుకునే నిమజ్జన మహా వేడుకలను ప్రశాంతంగా వైభవంగా జరుపుకోవాలని, ఇంటిల్లిపాదికి ఆనందించాలని కోరుకుంటూ వినాయక మంటపాల్లో సందర్శించే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామిశెట్టి రాంబాబు, గుమ్మడి వెంకటేశ్వర్లు, రోకటి రంగారావు, రామిశెట్టి వీరయ్య, పోలీస్ శివాజీ గణేష్, కృష్ణ, ప్రసాద్, గణేష్‌యూత్ కమిటీ సభ్యులు రామిశెట్టి నరేందర్, పూరేటి ఉదయ్‌కిరణ్, గుమ్మడి హరికృష్ణ, పవన్‌కుమార్, ఉర్లమెట్ల నవీన్, గుమ్మడి సురేష్, పూరేటి రాధాకృష్ణ, కాశీనతక్, నరేష్, సాయికిరణ్, రాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప(న)క్కా స్కెచ్..



భద్రాద్రిలో పాగావేసే దిశగా అధికారపార్టీ పక్కా ప్రణాళికతో ముందుకు వెలుతోంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌పార్టీలో నెలకొన్న అసంతృప్తిని అనుకూలంగా మార్చుకొని హస్తాన్ని విచ్ఛినంచేసే లక్ష్యంతో పావులు కదుపుతూ అధికారపార్టీ వేస్తున్న అడుగులు కాంగ్రెస్ శ్రేణుల్ని కలవరానికి గురిచేస్తుండగా గులాబీ సైన్యంమాత్రం ఉరకలేస్తున్న ఉత్సాహంతో ముందుకుసాగుతోంది.

ప్రభాతవార్త క్రైంబ్యూరో /భద్రాద్రికొత్తగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజకీయాలు అనూహ్యంగా మలుపులు తిరుగుతున్నాయి. జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గంలో ఈసారి కూడా కాంగ్రెస్ జెండా ఎగరేయాలనే ఆపార్టీ ఆశలు అడియాశలు అయ్యేలా చోటుచేసుకుంటున్న పరిణామాలు హస్తంపార్టీలో ఆందోళన రేకెత్తిస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్కజిల్లానుండి అభ్యర్ధిని తెచ్చినిలబెట్టినా ఇక్కడి ప్రజలు ఆదరించి గెలిపించారు. అయితే గెలిచాక మరిచారు అనే నానుడిని నిజంచేస్తూ భద్రాచలం ఎంఎల్ఏ ప్రజలను కనీసం పట్టించుకోలేదనే విమర్శలను సొంతంచేసుకున్నారు. ప్రతిపక్ష ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో భద్రాచలం అభివృద్ధి ఒక్కఅడుగుకూడా ముందుకు పడని పరిస్దితి. ఈ నేపథ్యంలో ప్రజల్లో సిట్టింగ్ ఎంఎల్ఏపై చాపక్రిందనీరులా వ్యతిరేకత చోటుచేసుకుంటుండగానే పార్టీలో సైతం ఎంఎల్ఏ పోకడలపై నిరసనలు వ్యక్తంఅవుతూ వస్తున్నాయి. ఎక్కడో పక్కజిల్లా నుండి ఎన్నికలకు కొద్దిరోజులముందే పోటీకి వచ్చినా కాంగ్రెస్ శ్రేణులు సమిష్టగా పనిచేసి పార్టీగెలుపుకు కృషి చేసారు. అయితే గెలిచిన ఎంఎల్ఏ ప్రజలతోపాటు పార్టీ శ్రేణులను సైతం విస్మరించి తన సొంతకోటరీని ఏర్పాటు చేసుకొని భద్రాద్రి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యులను పక్కనబెట్టడంతో హస్తంపార్టీలో నివురుగప్పిన నిప్పులా ఎంఎల్ఏతీరుపై వ్యతిరేకతచోటు చేసుకుంటూ వచ్చింది. స్దానిక నేతలను కాదని ములుగు జిల్లాకు చెందిన నేతలతో ఇక్కడ రాజకీ యం చేసేదిశగా ఎంఎల్ఏ వేస్తున్న అడుగులు స్దానిక నేతల్లో నిరసనలకు కారణంఅయింది. దీంతో వారుకూడా ఎంఎల్ఏకు దూరంఅవుతూ వస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గంకు చెందిన నేతలు తనకు దూరంఅవుతున్నా సదరు ఎంఎల్ఏ కనీసం స్పందించకపోవడంవల్ల కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణా మాలను అధికార బిఆర్ఎస్ తనకు అనుకూ లంగా మార్చుకునే ప్రయత్నంలో పడింది. అందులో భాగంగానే హస్తంపార్టీలోని అసమ్మతి నేతలను కారు ఎక్కించే ప్రయత్నాలకు పదునుపెడుతున్నారు.

### భద్రాచలం నుండే..

ప్రధాన ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేయడంద్వారా ఓవైపు పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు మరోవైపు భద్రాచలం నియోజకవర్గంలో పాగావేయాలనే లక్ష్యాన్ని పెటుకొని ఆదిశగా పావులు కదుపుతున్న బిఆర్ఎస్ భద్రాచలం కేంద్రంగా భారీగా చేరికలు జరిగేలాఎత్తులు



వేసింది. అక్రమంలోనే భద్రాచలంకు చెందిన సీనియర్, కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు, ముఖ్యమైన హస్తంనాయకుల మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్న నేపథ్యంలో భద్రాద్రి రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. నియోజకవర్గంలోని వివిద మండలాల్లోని కాంగ్రెస్ నేతలను పెద్దఎత్తున పార్టీలోకి ఆహ్వానించడంద్వారా ప్రతిపక్షాన్ని బలహీన పర్చాలనే టార్గెట్‌తో కారుపార్టీ వేస్తున్న ఎత్తుగడలు కాంగ్రెస్‌ను కంగారెత్తిస్తున్నాయనే చెప్పాలి.

### కాంగ్రెస్‌కు కలెక్షన్ల కంపు

నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ దళితబంధు పేరుతో చేసిన వసూళ్ళ వ్యవహారం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే అందుకు సంబందించిన పూర్తిస్దాయి వివరాలతో అధికారపార్టీ ప్రచారానికి సిద్దంగా ఉంది. నియోజకవర్గంవ్యాప్తంగా ఎంఎల్ఏ మనుషులుగా చెలామణిఅవుతూ ఉన్న వ్యక్తులు దళితబంధును అడ్డంపెట్టుకొని చేసిన అక్రమవసూళ్ళను, పైసల కోసం ప్రాజెక్టును అడ్డుకునేలా చేసిన ప్రయత్నాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ నేతలబండారాన్ని బయటపెట్టడంద్వారా రాబోయే ఎన్నికల్లో తాము లబ్దిపొందేలా బిఆర్ఎస్ వేస్తున్న స్కెచ్‌లో భాగంగానే ఆపార్టీలోని ముఖ్యనేతలను కారెక్కించే పనిలో పడ్డారు.

### ఎంఎల్ఏ తీరుతోనే..

భద్రాచలం ఎంఎల్ఏ తీరు కాంగ్రెస్‌పార్టీకి తీరని నష్టంతెచ్చిందనే చెప్పాలి. ఎక్కడ నుండో వచ్చినా వెన్నంటే ఉండి గెలిపించిన నేతలందరినీ దూరంచేసుకొని తనకు సంబందించిన ఓ ప్రత్యేకమైన కోటరినీ తయారు చేసుకోవడం ద్వారా స్దానికంగా పట్టును కోల్పోయిన ఎంఎల్ఏ పార్టీని విజయావకాశాలను దూరంచేసుకుంటున్నారనే విమర్శలు ఎదుర్కొం టున్నారు. ఎంఎల్ఏ అనుచరుల పేరుతో పక్కజిల్లానుండి వచ్చిన కొందరు వలసనేతలు ఏజెన్సీలో ఇసుక వ్యవహారాల్లో, అభివృద్ధి పథకాల్లో తలదూర్చి వసూళ్ళకు పాల్పడారనే ఆరోపణలు పార్టీని భ్రష్టుపట్టిం చేలా చేసాయనే భావన కాంగ్రెస్ అభిమానుల్లో సైతం నెలకొంది.

### భారీగానే వలసలు...

నియోజకవర్గం వ్యాప్తంగా భవిష్యత్ రోజుల్ల కాంగ్రెస్ పార్టీనుండి బారీగానే వలసలు ఉంటాయనే ప్రచారం చోటుచేసుకుంటోంది. భద్రాచలం నుండి ముఖ్యమైన నేతలు బిఆర్ఎస్ తీర్దంపు చ్చుకున్న నేపథ్యంలో మండలాల్లో కూడా అలాంటి పరిస్దితులే ఉత్పన్నమైయ్యేలా ఉన్నాయనే ఆందోళన హస్తం అభిమానుల్లో వ్యక్తమౌతోంది. నియెజక వర్గంవ్యాప్తంగా చేరికలుపై సాగుతున్న చర్చలు కాంగ్రెస్‌పార్టీని కలవరానికి గురిచేస్తోంది.

### పక్కాస్కెచ్....

ఒకప్పటి కాంగ్రెస్ నేత ప్రస్తుతం బిఆర్ఎస్‌లో కీలకంగా మారారు. నియోజక వర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగరేసేదిశగా వేస్తున్న అడుగుల్లో సదరు ఆనేత ప్రధాన భూమికను పోషిస్తున్నాడు. భద్రాచలం ఎంఎల్ఏ అభ్యర్ధిగా తెల్లం వెంకట్రావును ప్రకటించిన అనంతరం నియోజకవర్గంవ్యాప్తంగా ముఖ్యనేతలు వెంకట్రావుకు దూరంగా ఉండే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో సదరు నేత తెల్లం వెన్నంటేఉంటూ పార్టీ గెలుపుకోసం ప(న)క్కాప్లాన్‌తో ముందుకు వెలుతున్నాడు. అందులో బాగంగానే హస్తంపార్టీలోని పాతపరిచయాలను అనుకూలంగా మార్చుకునే చర్యల్లో భాగంగా కాంగ్రెస్‌పార్టీనుండిభారీగా చేరికలుజరిగేలా ఆనేత చేస్తున్న ప్రయత్నం సఫలీకృతంఅవుతున్నట్లుగానే కనిస్తోంది.

**వ్యూహాత్మకంగా బిఆర్ఎస్**
**టార్గెట్ కాంగ్రెస్**
**వలసలపై ఫోకస్**
**అసమ్మతే అనుకూలంగా...**
**హస్తాన్ని విచ్ఛిన్నంచేసే దిశగా..**
**కాంగ్రెస్‌ను**
**కంగారెత్తిస్తున్న కారు..**
**ప్రతిపక్షంలో ప్రతికూలత...**
**అనుకూలంగా మార్చుకునే**
**పనిలో ఉరకలేస్తున్న**
**గులాబీ సైన్యం**

## అసంక్రమణ వ్యాధులపై శిక్షణ

### స్క్రీనింగ్ యాప్ వినియోగంపై అవగాహన అవసరం

### డబుల్యహెచ్‌వో అధికారి డా॥ సురేష్

ఖమ్మం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ః

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎంఎల్‌హెచ్‌పి సిబ్బందికి, వైద్యులకు స్టాఫ్ నర్సులకు అసంక్రమణ వ్యాధులపై 3వ విడత స్క్రీనింగ్ యాప్‌లో రోగి వివరాలు ఏలా...? ఎంట్రీ...? చేయాలో అనే దానిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుహెచ్‌వో అధికారి డా॥ సురేష్ మాట్లాడుతూ.... కొత్త యాప్‌లో హెచ్‌టీఎన్ (బీపీ), డీఎం (షుగర్),




క్యాన్సర్ స్క్రినింగ్ కేసుల వివరాలను ఏలా...? అప్‌డేట్ చేయాలో....? శిక్షణ ఇచ్చారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రామ్ అధికారి డా॥ వి సుబ్బారావు మాట్లాడుతూ.... కొత్త నెషనల్ ఎన్‌సీడీ పోర్టల్ గురించి అన్ని కాలమ్స్ ఏలా...? నింపాలో శిక్షణ ఇచ్చారు.

అక్టోబర్ నెల నుండి అప్ లోడ్ చేయాలని,

అలాగే ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భవ హెల్త్ అకౌంట్ (ఎబిఎంఎ) కార్డును క్రియేట్ చేసి తద్వారా ఈ యాప్‌లో ఎంట్రీ చేయాలని కోరారు. తదనంతరం విక్షకులు డా॥ బాలకృష్ణ, నాగరాజు, కృష్ణమోహన్‌లు యాప్ గురించి వివరించి, ప్రతి ఒక్కరితో ప్రాక్టికల్‌గా ఎంట్రీ చేయించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవని , కోఆర్డినేటర్ వెంకట్, డెమో సాంబశివరెడ్డి, డిపీసీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: జిల్లాలో నేటి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తామని, నాలుగు నియోజకవర్గాలలో ఖమ్మం, వైరా, భద్రాచలం, సత్తుపల్లిలో మంత్రులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. హెలికాప్టర్‌లో నేరుగా గుబ్బగుర్తికి కేటీఆర్ చేరుకుని, గుబ్బగుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం చేసి, అనంతరం ఖమ్మంలో రూ.1350 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. లకారంలో ఎన్‌టీఆర్ పార్క్, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శంకుస్థాపన, త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్కులు అన్నింటిని కలిపి ప్రారంభోత్సవం, లకారం చెరువు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును, తీగల బ్రిడ్జికి శంకుస్థాపన, విడిఓస్ కాలనీలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఖమ్మం ప్రగతి నివేదిన సభ, ఖమ్మం, కార్పొరేషన్ పరిధిలో చేసిన పట్టణ ప్రగతి డాక్యుమెంటరీ ప్రదర్శన చేస్తారని తెలిపారు. భద్రాచలంలో గోదావరి కరకట్టకు 38 కోట్లతో నిధులు మంజూరు కూనవరం రోడ్డులో శంకుస్థాపన, అంబేద్కర్ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ మీడియా సమావేశం చేస్తారని తెలిపారు. 2:30 నిమిషాలకు సత్తుపల్లిలో బహిరంగ సభ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం కేటీఆర్ వందల కోట్లు నిధులు తీసుకొని వచ్చారని, వస్తున్నారని తెలిపారు. అభివృద్ధికి నిధులు ఇచ్చారు, అండదండలు ఇచ్చారు అని అన్నారు. అసెంబ్లీ వేదికగా ఖమ్మం అభివృద్ధిని అభినందించారని, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు వచ్చి అభివృద్ధిని చూసి వెళ్లారని, కేసీఆర్, కేటీఆర్ ఖమ్మం అభివృద్ధిపై చాలా ప్రకటనలు చేశారని, ఇతర జిల్లాల ప్రజాప్రతినిధులకు కూడా తెలిపారని అన్నారు.






## గులాబీ గూటికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన అనుచరులు

**కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్**

భద్రాచలం, ప్రభాతవార్త :



రాష్ట్ర రాజధాని హైదరాబాదలోని ప్రగతి భవన్‌లో భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, రాష్ట్ర ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన అనుచరులు, ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంఘటన భద్రాచలం రాజకీయ విశ్లేషకులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను విస్మయానికి గురిచేసింది. గులాబీ గూటికి చేరిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు, తాండ్ర నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపాక పూర్ణచందర్, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షుడు గండిబెల్లి హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు సుధాకర్, చర్ల ఎంపీపీ కోదండ రామయ్య, వాజేడు ఎంపీపీ, వాజేడు జడ్పీటీసీ వర్సా చిన్నారావు, సర్పంచ్ సుబ్బారావుపేట, కొత్తపల్లి సర్పంచ్ గుండి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి ఎంపీటీసీ సోడి తిరుపతిరావు, ఎంపీటీసీ నడికుడి సోడి తిరుపతిరావు, ప్రగళ్ళపల్లి ఎంపీటీసీ మడకం రామారావు, వట్టిగుడెం సర్పంచ్ సరియం సీతారాములు, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరి తెల్లం నరేష్, ఉబ్బా వేణు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఉబ్బా వేణు, అంజుపాక సర్పంచ్ మడకం నాగేంద్రబాబులు చేరారు.



## చెరువుల్లో ఉచిత చేపపిల్లల పంపిణీ

రఘునాథపాలెం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మంజిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చెరువుల్లో ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చేపపిల్లల పరిమాణం ప్రకారం మండల వ్యాప్తంగా 29 చెరువులకు 695250 చేపపిల్లలు అవసరాన్ని గుర్తించి 409687 చేపపిల్లలను సరఫరా చేశారు వాటిని ముందుగా కోయచెలక, రేగులచెలక, మంచుకొండ, రఘునథ పాలెం, మల్లేపల్లి, చింతగుర్తి గ్రామపంచాయితీలకు సంబంధించిన సొసైటీలకు అందచేశామని ఎంపిడీవో రాఘవరపు రామకృష్ణ తెలిపారు.

## సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు

**శాస్త్రవేత్తలు క్షేత్ర ప్రదర్శన**

రఘునాథపాలెం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, డాక్టర్ చైతన్య సూచించారు. మండల పరిధిలోని జికే బంజర గ్రామంలో శుక్రవారం పత్తిమిరప వరి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు రైతులు పాటించవలసిన సస్యరక్షణ చర్యలు యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ అజ్మీరా శ్రీనివాసరావు, మండల ఎవో ఇంటూరి భాస్కరరావు మాజీ సర్పంచ్ భూక్యాలాలు పాల్గొన్నారు.

## ఖమ్మంకు మళ్ళీ పాత సరుకు



**వాళ్ళని ఇంటికి ఎలా పంపాలో తెలుసు**

**ఎన్నికలలో ప్రలోభాలకు లొంగొద్దు**

**రాజకీయాలకు అతీతంగా నన్ను గెలిపించండి**

**చింతగుర్తి సభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

రఘునాథపాలెం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఖమ్మం నియోజకవర్గానికి మళ్ళీ పాతసరుకు వస్తుందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. శుక్రవారం రాత్రి చింతగుర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన బ్రిడ్జి, పల్లెదవాఖానా, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఖమ్మం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసినవారు తిరిగి మరలా పోటీ చేయాలని ఆలోచనతో వస్తున్నవారిని ఎలా ఇంటికి పంపాలో తనకు తెలుసని పేర్కొన్నారు. కేవలం ఎన్నికలు సమీపిస్తున్నందువల్లే పాతవాళ్ళు ఖమ్మం గడ్డపై కాలు మోపాలనే లక్ష్యంతో దిగుమతి సరుకు వస్తున్నవారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. త్వరలో ఎన్నికలు రానున్న దృష్ట్యా ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగవద్దని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే మంచి మెజారిటీతో రాజకీయాలకతీతంగా తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి ఎవరు చేశారో చూసి మీమీ జెండాలు కొన్ని రోజులు పక్కన పెట్టాలని వివిధ పార్టీల నాయకులు ఒక్కసారి పునఃపరిశీలన చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వమే అదికారంలోకి వస్తుందని ఎలాంటి సందేహాలు అనుమానాలకు తావు లేదని గెలుపు ఖాయమని మెజారిటీ ప్రజలే నిర్ణయిస్తారన్నారు. చింతగుర్తి గ్రామంలో జరిగిన అభివృద్ధి కేవలం శాంపిల్ మాత్రమేనని మరల ప్రభుత్వం వచ్చాక ఇంతకు నాలుగింతలు అభివృద్ధి చేసి మీకు చూపిస్తానని మంత్రి సభాముఖంగా భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కావల్సిన ప్రతిఒక్క పని చేసి చూపించానని రాబోవు ఎన్నికలలో తనను ఆదరించి గెలిపిస్తే అంతకంతకు అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల్లో చిన్నాచితక పనులు తప్పా నూటికి తొంబైతొమ్మిది శాతం అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. ప్రతి పల్లెలో వెలుగులు ఉండాలనే ఆకంక్షతో మండలం మొత్తం మీద 40 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో రు.25లక్షలతో పల్లె దవాఖానా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చానని ఇకనుండి వైద్యంకోసం ఖమ్మం వెళ్ళాల్సిన పని వుండదన్నారు. మండలానికి అనుసంధానం చేస్తూ పొలాలకు డొంక రోడ్లు, బ్లాక్‌టాప్ రోడ్లు వేసిన తరువాత ఎక్కడా కూడా రోడ్లులేని గ్రామాలు కనిపించడం లేదన్నారు. చింతగుర్తి గ్రామంలోని సూర్యాతండా వెళ్లే రహదారిపై రు.2. 95కోట్లతో నిర్మించ తలపెట్టిన వంతనకు శంఖుస్థాపన చేశారు. సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మార్కెట్ దోరేపల్లి శ్వేత, ఎంపిపి గౌరి, వైస్ ఎంపిపి గుత్తా రవి, జడ్‌పిటిసి ప్రియాంక సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరిప్రసాద్ నాయకులు కుర్రా భాస్కరావు, వీరునాయక్, సుధాకర్, ప్రదీప్ పాల్గొన్నారు.



## బి.జి.క్లెమెంట్‌ని సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఈనెల 25, 26, 27 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని తిరువల్లూర్‌లో జరిగినా ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలలో ఖమ్మం జిల్లా నుండి జాతీయ సమితికి ఎన్నికైన ఏఐటీయూసీ నాయకులు 43వ డివిజన్ కార్పొరేటర్ బి.జి.క్లెమెంట్‌ను ఏఐటియుసి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. ఐదు కోట్ల మంది సభ్యులు ఉన్నా ఏఐటీయుసీ జాతీయ సమితిలో ఖమ్మం జిల్లాకు చోటు రావడం జిల్లాకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గ పోరాటాలకు పీడిత ప్రజలకు అండగా నిలివాలని వారు ఈ సందర్భంగా ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.జాకీరుద్దీన్, జిల్లా నాయకులు రావుల శ్రీనివాస్, నాకేరాకంటి కృష్ణ, షేక్ రఫీ, పి.నరసింహా రావు, షేక్ కరీం, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.




# ఐటీఐ విద్యార్థులకు మంచి అవకాశాలు

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బదుగు ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు**



*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29 :* పారిశ్రామిక విద్య భవిష్యత్‌కు బంగారు బాట అని, ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బదుగు ప్రభాకర్, మణుగూరు పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో కాన్వకేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న స్థాయికి ఎదుగాలన్నారు. పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటీఐలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలను కూడా ఏర్పాటుచేసి ఏజెన్సీ లోని విద్యార్థులకు టెక్నికల్ విద్యను అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవ చూపించారన్నారు.తొలుత వివిధ ట్రేడ్స్ లో కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ సూపరిండెండెంట్ టీఎన్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ. కృష్ణారావు, మయ్యా శ్రీనివాసరావు, ఏ. నర్సయ్య, సయ్యద్ ఇస్తార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29 :*




తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహం నందు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యల ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, నాగెల్లి వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలు జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

**-ఐలు రాష్ట్ర కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్**

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29:*



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో అక్టోబర్1న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు కోర్టు ఆవరణలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ జాతీయ మహాసభలకు న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, న్యాయవాదులు పి. కిషన్‌రావు, కందిమళ్ల నర్సింహారావు, చిర్ర సరస్వతి, కూర్మ విజయరావు, శైలజ, సంధ్య, లావణ్య,కవిత, శ్రీనివాసరావు, వెంకట్, సర్వేశ్వరరావు, మధు, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్‌గా గాజుల పూర్ణచందర్‌రావు

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29:*



మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు బెస్ట్ ప్రెసిడెంట్‌గా ప్రోత్సాహక బహుమతి (అవార్డు) అందుకున్నారు. లయన్స్ క్లబ్ గవర్నర్ ఎంజేఎఫ్ సీహెచ్‌వీ శివప్రసాద్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతిని అందుకున్నట్లు, అత్యధిక ప్రోగ్రామ్స్ చేసిన సందర్భంగా అందజేసినట్లు శుక్రవారం ఆయన తెలిపారు.

## సెల్ ఫోన్‌మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**-ఖమ్మం టీఎస్‌ఆర్టీసీ రిజనల్ మేనేజర్ వెంకన్న**

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29:*



సెల్ ఫోన్‌మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు అని ఖమ్మం టీఎస్‌ఆర్టీసీ రిజనల్ మేనేజర్ వెంకన్న అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఆర్టీసీ డిపో నందు ఆగస్టు మాసంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. దసరా పండుగ పురస్కరించుకుని ఉద్యోగులు తమ విధులకు హాజరై ప్రయాణీకులకు మర్ని సేవలు అందజేసి సంస్థకు ఆదాయం తీసుకురావాలన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్‌లో సెల్ ఫోన్ ఉపయోగించరాదని ఎవ్వరైన సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం టీ. స్వామి, కనకదుర్గ, మూర్తి, పీవీ, సైదులు, పీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలి

**-ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగు నర్సింహారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 29:* అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగు నర్సింహారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె శిభిరాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులుచేస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వ స్పందించి సమస్యల పరిష్కారంకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్, వేల్పుల మల్లికార్జున్, అక్కి నర్సింహారావు, అంగన్ వాడి ఉద్యోగుల నాయకులు విజయ కుమారి, అరుణ, సుల్తాన, విజయ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



## మధ్యహ్న భోజన కార్మికులకుపెంచిన జీతాలు చెల్లించాలి

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారికి పెంచిన జీతం తక్షణమే అందజేయాలని సిఐటీయు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం ఆధ్వర్యంలో నిరవదిక సమ్మెకు దిగారు.ఈ సమ్మె శిబిరంలో మండల సీఐటీయు నాయకులు కొమరం కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న కార్మికులకు 3000 రూపాయలు జీతం ఇస్తామని జీవో విడుదల చేశారని,అదిఇంతవరకు అమలుకు నోచుకోలేదని గత రెండు సంవత్సరాలుగా జీతం జమచేయలేదని,అది ఇవ్వక పోగా కొత్తగా మెనూ అమలు చేమని చెప్పటం ఎంతవరకు సమంజసమని అన్నారు.కొత్త మెనూ వల్ల కార్మికులకు పనిభారం పెరుగుతుందని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసి పెంచిన జీతాలు ఇచ్చేవరకు ఈ సమ్మె కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బోండ్ల రమాదేవి,గొగ్గల సావిత్రి, కొమరం మల్లమ్మ,వెంకటనర్సమ్మ, గొంది ఈశ్వరి,ఢిల్లి లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు..

## నూతన సీఐను మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం, సెప్టెంబర్29,(ప్రభాతవార్త).*



మణుగూరు సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం రమాకాంత్‌ను శుక్రవారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీశివ కామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐను కలసినవారిలో దోసపాటి వెంట న్యాయవాది గురుకృష్ణ వున్నారు.

# రాష్ట్ర సంపదను ప్రజలందరికి పంచుతాం

- సుదీర్ఘ విశ్లేషణ తరువాతే కాంగ్రెస్ ప్రజా గ్యారెంటీ కార్డు విడుదల..
- రాష్ట్రంలో కేసీఆర్, టీఆర్ఎస్ మంత్రుల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు...
- కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి విబేధాలు లేవు...- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం...
- మాయమాటలతో కండువాలు కప్పుతున్న వారిని నమ్మకండి...- విలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత మల్లు భట్టి

*మధిర, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

రాష్ట్ర సంపదను ప్రజలకు పంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలతో ముందుకు పోతుందని విలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాట చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్ళ కాలంగా రాష్ట్రంలో కేసీఆర్ మంత్రి కేటీఆర్ హరీష్‌రావు, ఇతర మంత్రులను మభ్యపెట్టే మాయమాటల హామీలతో ప్రజలు విసిగి పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన సుదీర్ఘమైన అనుభవంతో రాష్ట్ర ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆర్థిక రంగ మేధావుల రాజకీయ విశ్లేషకుల విశ్లేషణలతో స్పష్టమైన హామి అమలుతో కూడిన 5 అంశాలతో కూడిన గ్యారెంటి కార్డుతో ప్రజల ముందుకు వెళుతుందన్నారు. పదేళ్ళుగా అమలుచేసేందుకు ముందుకు రాని కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ కార్డు అంశాలతో బెంబేలెత్తి ఎన్నికల ముందు ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు పథకాలను అమలుపేరుతో రాజకీయం చేస్తూ కండువాలు కప్పి పార్టీలకు ఆహ్వానిస్తూ మోసానికి తెర తీస్తుందని భట్టి అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని తామంతా కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మి ముందుకు వెళ్తున్నామన్నారు. ఎన్నికల్లో వామపక్షాలు బిఎస్‌పి ఇతర పార్టీలతో పొత్తులు, అవగాహనలు, కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థుల ఎంపిక అనేది అదిష్ఠానం, నియమించిన సెంట్రల్ ఎలక్షన్ కమిటి నిర్ణయం మేరకే ఉంటుందన్నారు. అప్పటివరకు ఏది జరిగినా అది కేవలం ఉట్టి ప్రయారం మాత్రమేనన్నారు. అక్టోబర్ మొదటి వారంలో కానీ రెండో వారంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉందని, అప్పటివరకు క్షేత్రస్థాయిలో బూతుల వారీగా కార్యకర్తలను శ్రేణులను బలోపేతం చేస్తూ పార్టీ ఇచ్చిన హామీల అమలు గ్యారంటీ కార్డుతో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నేతలు ఎవరైనా అధిష్ఠాన నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనని భట్టి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తామిచ్చిన హామీలను గ్యారెంటీ కార్డులో పేర్కొన్న విధంగా మహిళలకు ప్రతి నెలా రూ. 2500లను అందిస్తామని రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని, అర్హులైన వారందరికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఉచితంగా అందిస్తామని, రైతులకు రెండు లక్షల ఋణమాఫీతో పాటు పండించిన పంటను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తామని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌తో పాటు ఐదు లక్షల రూపాయల భరోసా అందించనున్నామని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగతుందన్నారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువస్తామని విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించే విధంగా గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని భట్టి తెలిపారు. దోపిడికి, కమీషన్లకు అవకాశం లేకుండా రాష్ట్ర ధనాన్ని ప్రజలకు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన హామీల అంశాలను తప్పనిసరిగా అమలుచేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు విషయమై జరుగుతున్న నిరసనలపై కేటీఆర్ అందించిన తీరుపై భట్టి విక్రమార్క స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసనను వ్యక్తం చేసే హక్కు కలిగి ఉంటారని, దేశంలోని ప్రజలు ఎక్కడైనా జరిగిన అంశంపై తమ భావ ప్రకటనను నిరసన రూపంలో వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని, తెలిపిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేసే హక్కును కోల్పోయారన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అండగా ఉంటాం డాక్టర్ చందా సంతోష్ కుమార్

*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కరకగూడెం మండలం రేగుళ్ల గ్రామంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కార్యక్రమాన్ని ప్రారంబించిన పినపాక పియోజక వర్గ కన్వీనర్ టీపీసీసీ సభ్యులు డా.చందా సంతోష్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలు వర్తింప చేస్తుందని అన్నారు.

అవి 1 మహాలక్ష్మి స్కీమ్..మహిళలకు ప్రతినెల 2 వేల రూపాయల సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రూ.5 వందలకే వంటగ్యాస్ సిలిండర్.2 రైతుభరోసా..రైతులు, కౌలు రౌతులకు ఏటా రూ.15వేల పెట్టుబడి సాయం,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ 12వేలు సాయం,వరిపంటకు ప్రతికింటాకు రూ.500 బోనస్.3 గృహ జ్యోతి.. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తుందన్నారు.

4 ఇందిరమ్మ ఇళ్లు.. ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానాకి 5లక్షల సాయం,ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాఇంపు.5 యువ వికాసం..విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు..ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్.6 చేయూత.. నెలకు 4 వేల చొప్పున పింఛన్,10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీబీమా కల్పిస్తామన్నారు.

అదే విదంగా రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్,ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లలో ప్రవేశ పెట్టనున్న పథకాలను గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్లు,నియోజక వర్గస్థాయి నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు..

## పివైఎల్ జిల్లా కార్యదర్శిగా ఎన్ను కోవడం పట్ల హర్షం

*గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*



పివైఎల్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపట్ల వాంకుడోత్ అజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో శుక్రవారం మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం 8వ జిల్లా మహాసభలు పాల్వంచ పట్టణంలో ఈ నెల 26 జరగగా గత రెండు సంవత్సరాల ఉద్యమాల్లో పాల్గొన్న విషయాలను సమీక్షించుకొని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా రెండవసారి అవకాశాన్ని కల్పిస్తూ ఎన్నుకున్నారన్నారు. ఈ మహాసభలో పివైఎల్ భవిష్యత్ కార్యాచరణపై సుధీర్ఘ చర్చకొనసాగిందని సంఘం బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యలపై యువతను మేలుకొలిపి ఉద్యమాలకు శ్రీకారం చుడతానన్నారు. పాలకులు గత 9 సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లు ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రస్తుత పాలకులు మరోసారి మోసపూరిత వాగ్దానాలతో మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని చైతన్యవంతులైన యువకులు గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఏ మేరకు అమలు చేసారని ప్రశ్నించాలని కోరారు.

## ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినవేడుకలు

*అశ్వాపురం,సెప్టెంబర్29,ప్రభాతవార్త.*

మొహమ్మద్ ప్రవక్త మిలాద్ ఉన్ నబీ జన్మదిన వేడుకలు శుక్రవారం అశ్వాపురంలోని జమామసీదులో మండల ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమామసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం జెండాలు పట్టుకొని మండలకేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు,సోదరులు పాల్గొన్నారు.




## కనీస వేతనం ఇవ్వాలని ఆశా కార్యకర్త ధర్నా



*ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్29,ప్రభాతవార్త:*

చాలిచాలని వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్న తమకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తు గత నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న ఆశాకార్యకర్తలుశుక్రవారం తహశీల్ధార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ వీరి ఆందోళన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సీపీఎం నాయకుడునబి మాట్లాడుతూ,అనే సంవత్సరాలుగా ఆశాకార్యకర్తలు వెట్టిచాకిరి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైన ఆలోచించి కనీస వేతనంఅందించటంతో పాటు అన్ని రకాల సదుపాయాలను అందించాలన్నారు.అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని తహశీల్ధార్‌కు అందించారు.ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, సుల్తానా,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను చెల్లించాలి



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం29, ప్రభాతవార్త:*

గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలిని డిమాండ్ చేస్తు సీఐటీయు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ సీఐటీయు,మధ్యహ్నా భోజన వర్కర్లు మాట్లాడుతూ,గత ఏడాది పెంచిన వేతనాలక సంబంధించిన ఏరియర్స్‌ను చెల్లించాలని,మెనూ,చార్జీలనుపెంచాలని,ఫ్రభుత్వమే గుడ్లును సరఫరా చేయాలని డిమాండ్ చేస్తు నిర్వధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.ఇదిఇలా ఉండగ వీరి ఆందోళనకు ఉద్దేశించిమాట్లాడుతూ, పెండింగ్ బకాయిల విషయం అదికారలు దృష్టికి తీసుకోని వెళతామని,పిల్లలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎంఈఓ టీపీపీటీఎఫ్‌జిల్లా నాయకుడు,పిల్లి శ్రీనివాసురావు,యుటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణ,మోహన్‌రావు, కుమారీ,అన్నపూర్ణ కౌనల్య,సైదమ్మ,స్వరూప,వద్మారాణి,ఈసం భద్రమ్మ,అనిత తదితరులుపాల్గొన్నారు.

## సమ్మె మరింత ఉధృతం చేస్తాం

*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం28,ప్రభాతవార్త:*



కనీస వేతనం తోపాటు ఇతర సదుపా యలను కలిపిం చాలని డిమాండ్ చేస్తు అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న ఆందోళన శుక్రవారంతో 19రోజుకు చేరింది.ఈ సందర్భంగ అంగన్‌వాడీ టీచర్ల సంఘం నాయకులు.సీపీఎం జిల్లా నాయకులు నబి మాట్లాడుతూ, ఫ్రభుత్వం వీరితో చర్చలు జరపకుండా సమస్యలను తెలుసుకోకుండా బెదిరింపులకు దిగుతుందన్నారు.సూపర్‌వైజర్లు,ఇతర సిబ్బందితో కేంద్రాలను తీయించి నడిపించాలని చూస్తుందన్నరు.దీన్ని స్థానిక ప్రజలుఅడ్డుకోవాలన్నారు.ఇప్పటికై ప్రభుత్వ ఆంగన్‌వాడీ టీచర్లతో చర్చలు జరిపి వారి న్యాయ్యమైన సమస్యలను పరిష్కరించాలన్నార.ఈ కార్యమంలో కృష్ణ,మోహన్‌రావు,,కుమారీ,అన్నపూర్ణ కౌసల్య,సైదమ్మ, స్వరూప,ప ద్మారాణి,ఈసం భద్రమ్మ,అనిత తదితరులుపాల్గొన్నారు.

# క్యాబినెట్ మీటింగ్‌లో అంగన్వాడీ సమస్యలు నోట్‌పై చేయాలి...

### జిల్లా ప్రధాన కార్యదర్శి తోట

కామేపల్లి, ప్రభాతవార్త :

రాబోయే రోజుల్లో జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు నోట్‌పై చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామేపల్లిలో 19వ రోజు నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 19రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సమ్మె చేస్తుండగా ప్రభుత్వం కనీసం ప ట్టిం చు కో క పో వ డం శోచనీయమన్నారు. 19రోజులుగా వీరు సమ్మెలో



ఉండటం కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందవల్సిన పోషకాహారం అందడం లేదన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన మెలకువలు, ఫ్రైడే డ్రైడే లాంటి కార్యక్రమాలలో లోపాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్ని నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాలలోనే పేద పిల్లలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ ఉద్యోగులను చర్చలకు పిలిచి సమ్మెను విరమించేలా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే క్యాబినెట్ సమావేశంలో వీరి సమస్యల పరిష్కారంకై విధి విధానాలను రూపొందించి నోట్‌పై చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కామేపల్లి మండల కార్యదర్శి అంబటిశ్రీనివాస్‌రెడ్డి, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు దుగ్గి కృష్ణ, ఏఐటీయూసీ నాయకురాలు ఉల్లంగి పద్మ, డి.పాపారాణి, విజయకుమారి, ముపారపు ఆదిలక్ష్మీ, మాలోతు లక్ష్మీ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.




## ట్రైకార్ లబ్దిదారుల సర్టిఫికెట్లు పరిశీలన



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త

మండల పరిధిలో ట్రైకార్ ఋణాలకు ఎంపికైన అభ్యర్థుల ధరఖాస్తులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అన్నపూర్ణ మాట్లాడుతూ ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంపికైన 11 మంది అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించటం జరిగిందని, యూనిట్ల వివరాలను పరిశీలించి, రాయితీపై అవగాహన కల్పించటం జరిగిందని, త్వరలోనే వారందరికీ 80 శాతం రాయితీతో లక్ష రూపాయల ఋణాలను మంజూరుచేయటం జరుగుతుందన్నారు. ఈ ధరఖాస్తుల పరిశీలనలో ఏపియం రాంభద్రయ్య, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటీలో ఘనంగా స్వాగతోత్సవం



ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

జూనియర్, సీనియరయ్ విద్యార్థులు స్నేహభావంతో మెలగాలనీ ఎస్‌బిఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల డిప్లొమా మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా కళాశాల అధినేత గుండాల కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సీనియర్ విద్యార్థులు, జూనియర్లకు ఆదర్శంగా ఉండాలనీ, తమ కళాశాలలో ర్యాగింగ్ నిషిద్ధమని, ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిప్లొమా విద్యార్థులకు రాబోవు రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉందని, అందరూ కళాశాల వనరులను పూర్తిగా వినియోగించుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... డిప్లొమా అంటేనే ప్రయోగాత్మక అనుభవమని, విద్యార్థులందరూ కళాశాల ప్రయోగశాలలను వినియోగించుకొని, ఆచరనాత్మక అనుభవాన్ని సంపాదించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన వనరులను సమకూర్చడంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. తర్వాత జరిగిన సాంసకృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా॥ అమిత్ బందాజ్, డిప్లొమా ఇన్‌చార్జీ జహీరుద్దీన్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవిలి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ రవీంద్రబాబు, డా॥ ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



ఖమ్మం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

రానున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు గాను రఘునాథపాలెం వద్ద గల గిడ్డంగుల సంస్థ గోడౌన్లను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత ఉన్నదీ చూడాలన్నారు. మౌలిక వసతుల కల్పన విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. పంట ఉత్పత్తులపై ఆరా తీసి పరిశీలించి ప్లాన్‌తో సహా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, అదనపు డీసీపీలు ప్రసాద్‌రావు, బోస్, అధికారులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త



పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ నిత్యం గ్రామాలలో అందుబాటులో ఉన్న ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రామంలో విషజ్వరాలు సోకకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశావర్కర్లకు, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, ప్రమాద భీమా రూ.5లక్షలు కల్పించాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు, రిటైర్డ్‌మెంట్ బెన్‌ఫిట్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నిమ్మల మధు, ఆశావర్కర్లు, సిరోమణి, లక్ష్మి, అమ్మాజీ, భాగ్యవతి, చిన్నక్క, సుభద్ర, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సామూహిక కుంకుమ పూజలు

సారపాక, ప్రభాతవార్త :



తా ళ్ళ గొ మ్మూ రు మహాలక్ష్మి అమ్మ కాలనీ నందు శుక్రవారం 12వ రోజు సందర్భంగా వరసిద్ది వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళా భక్తులు అందరూ ఎంతో భక్తి శ్రద్దలతో కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజలో మహిళా భక్తులు నిమ్మగడ్డ శుభాషిణి, గడికొప్పుల రమణ, చల్లకోటి జ్యోతి, తాటికాయల సోన, ముత్యాల పార్వతి, బొల్లేపల్లి మల్లేశ్వరి, రత్నాల రమాదేవి, రజిని, నాగమణి, ధర్మరాజుల విజయలక్ష్మి, వేల్పుల లలిత, బిరుదుల అనిత, బురం సుజాత, గోనె శ్రీదేవి, ధర్మరాజుల సరోజ, చల్లకోటి మౌనికలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయగా .. కమిటీ సభ్యులు ముత్యాల జైచరణ్, నిమ్మగడ్డ విధాత రజిని, ప్రసాద్, గడికొప్పుల సందీప్, మిరియాల నవీన్, మెడికొండా శేషు, గవ్వల విశాల్, చిత్తారి భార్గవ్, వేల్పుల అజయ్, ధర్మరాజుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యగర్జన.. ఛలో హైదరాబాద్

చంద్రుగొండ, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త

అక్టోబర్ 1న ఆదివారం హైదరాబాద్‌లో సరూర్‌నగర్ స్టేడియంలో వైశ్య గర్జన కార్యక్రమం జరుగుతుందని, వైశ్యులంతా జాతరలా తరలి రావాలని వైశ్య గర్జన భద్రాద్రి జిల్లా ఇంఛార్జి దయాకర్‌రావు శుక్రవారం కోరారు. ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కాచం సత్యనారాయణ, ఆయన సతీమణి సుష్మ వైశ్య వికాస వేదిక స్థాపించి పేద వైశ్యులతో పాటు మెరిట్ విద్యార్థులు, 10 తరగతి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 2017 నుంచి ప్రతి సంవత్సరం 100 మంది పిల్లల చొప్పున ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. వైశ్య విద్యావేత్తలందరికీ ఈ పురస్కారాలు, ఆర్థిక సాయం అందిస్తూ, వైశనయ ఉపాధ్యాయులకు కూడా సత్కారాలు చేస్తున్నారని తెలిపారు. ఆర్యవైశ్యులంతా ఆదివారం ఛలో హైదరాబాద్‌కు వైశ్య గర్జన విజయవంతం చేయాలని కోరారు.

## శివాలయంలో చండీహోమం



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శుక్రవారంవైభవంగా చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు సత్యనారాయణ శర్మమాట్లాడుతూ శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఇష్టమైన చండీ హోమాన్ని ప్రతి పౌర్ణమికి నిర్వహించటం జరుగుతుందని, ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యల నివారణకు చండీహోమమే మార్గమన్నారు. అంతే కాకుండా ప్రతి మాస శివరాత్రికిశివపార్వతుల కళ్యాణం నిర్వహించటంతో పాటు ఆలయ ప్రాంగణంలో ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణకూడా జరుగుతుందన్నారు. ఆలయంలో నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు 9959108107నెంబరులో సంప్రదించ వలసిందిగా కోరారు.

## ఆర్ఐ లను నియమించి అవస్థలను తొలగించాలి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలానికి రెవిన్యూ ఇన్స్ పెక్టర్‌లను సత్వరమే నియమించి ఇబ్బందులను తొలగించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఇరువురు ఆర్ఐ లు లేక విద్యార్థులు, రైతులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇరువురు రెవిన్యూ ఇన్స్ పెక్టర్‌లలో ఒకరు బదిలీ కావటం, మరొకరు సస్పెన్షన్‌కు గురి కావడం జరిగిందని దీంతో 2పోస్టులు కూడా ఖాళీగానే ఉండిపోయాయి అన్నారు. ఈ విషయంను సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి తక్షణమే రెవిన్యూ ఇన్స్ పెక్టర్లను నియమించి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. లేని యెడల ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్‌లాల్



వైరా, సెప్టెంబర్29,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయంగా అని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైరా రింగు రోడ్డు సెంటర్ నుండి కమ్మవారి కళ్యాణ మండపం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్మవారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నారని, అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తున్నారని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను ఎన్నుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ముందుండి నడిపించాలని కోరారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులను బిఆర్ఎస్ పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, కొత్తా వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు, వనమా వెంకటేశ్వర్లు, వనమా చిన్ని, ఏదునూరి శ్రీను, మేడూరి రామారావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, బొగ్గల శ్రీనివాసరెడ్డి, వీరబాబు, దేవరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



కొణిజర్ల, సెప్టెంబర్29,(ప్రభాతవార్త): ఆశా వర్కర్లకు ఇస్తున్న పారితోషికాన్ని రూ.18వేలు వేతనాన్ని పెంచి ఫిక్స్‌డు చేసి అందించాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రెండో రోజు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన ఆశా వర్కర్ల యూనియన్ సమ్మె నోటీస్‌ను తహశీల్దార్‌కు ముందస్తుగా అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఆశా వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతాల్లో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 28వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో శిక్షణలో పాల్గొని నైపుణ్యతను పొంది ప్రభుత్వ వారధులుగా ఆరోగ్యశాఖకు ఎనలేని సేవలు అందిస్తున్నామని వారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఆన్‌లైన్‌లో పనిచేయడం సర్వేలు చేయడం బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల వ్యాధులను గుర్తిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నామని వారు తమ ఆవేదన వెళ్లబుచ్చారు. తమ కుటుంబాలను ప్రక్కనపెట్టి తమ జీవిత గమనం కోసం తాము ఎంతో కష్టపడుతున్నామని, వారు కన్నీరుమున్నీరుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు గాను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేలు గౌరవ వేతనం అందించాలని, ఆశాలకు ఉద్యోగ భద్రత కలిపించాలని, భీమా సౌకర్యం రూ.5లక్షలు అందించాలని , ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని వారు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. వారి సమ్మెలో న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని , లేనియెడల తమ సమ్మెను పరిష్కరించేంత వరకు కొనసాగిస్తామని వారు సమ్మె నోటీసు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం, తాళ్ళపల్లి కృష్ణ, రామారావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్ల నాయకులు సాయి, బి.రమణ, కృష్ణవేణి, పాపగంటి కస్తూరి, బంకా రాంబాయి, మణి, శారద, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనకు భారీగా తరలివెళ్ళాలి



కారేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): వైరా నియోజకవర్గంలో కొణిజర్ల పర్యటనకు విచ్చేయుచున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కార్యక్రమాలకు మండలం నుండి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్ళాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ అన్నారు. కారేపల్లిలో గల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం శుక్రవారం మండల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పి ఉమాశంకర్ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉమా శంకర్ మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మంత్రి కేటీ రామారావు విచ్చేయుచున్న సందర్భంగా సింగరేణి మండలం నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలివెళ్ళాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అడపా పుల్లారావు, అజ్మీర వీరన్న, బానోత్ రాందాస్, మోహన్, నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్‌కుమార్, సంత్ చైర్మన్ అద్దగోడ ఐలయ్య, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మండల మహిళ అధ్యక్షురాలు బానోత్ పద్మావతి, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల యువజన నాయకులు భూక్యా రాంకిషోర్‌నాయక్, గుగులోత్ హరు, గుగులోతు రమేష్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్‌పాషా, షేక్ అద్దేర్ల రామారావు, చందు, తొగరు శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## లడ్డును కైవసం చేసుకున్న వీరన్న దంపతులు

కారేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త): సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయితీలో బిక్యాతండాలో గణనాధుని నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణనాధుని లడ్డును అజ్మీర వీరన్న దంపతులు రూ. 10,116లకు కైవసం చేసుకున్నారు. గురువారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. నిత్యాన్నదానాన్ని అజ్మీర వీరన్న, మమత దంపతులతో పాటు దాతలు ఏర్పాటు చేశారు. సాయిబాబా గుడి వద్ద గణనాధుని లడ్డును దక్కించుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు ప్రారంభించి గ్రామ యువతను ఉత్సాహం కల్పించారు. వినాయక చిన్నారులు కేరింతలు చేస్తూ మహిళలు డాన్సులు చేస్తూ వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై రామారావుతో పాటు గ్రామ సర్పంచ్ అజ్మీర అరుణ, మండల బీఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర వీరన్న,



ఉప సర్పంచ్ రాజేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు కరణ్‌సింగ్, యువ నాయకులు దేవిలాల్, రాంకీ, తోటమల్ల సాయి, లచ్చు, వం, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.




## వైరా రిజర్వాయర్‌లో చేప పిల్లలు విడుదల



వైరా, సెప్టెంబర్29,(ప్రభాతవార్త): వైరా రిజర్వాయర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మత్స్యశాఖ ఏడి ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ వైరా రిజర్వాయర్‌లో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మత్స్యశాఖ చైర్మన్ షేక్ రహీం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో కరుణాకర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ఇమ్మడి రామారావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, ఫణితి సురేష్, చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: సూరంపల్లి



కొణిజర్ల, సెప్టెంబర్29,(ప్రభాతవార్త): ఆశా వర్కర్లు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి వారి డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏఐసిసి ఎల్‌డిఎం ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి స్థానిక సర్పంచ్ సూరంపల్లి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొణిజర్లలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెండో రోజు సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన ఆశా వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అలాగే వారికి ప్రభుత్వ భీమా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆశా వర్కర్ల యొక్క సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆశా వర్కర్లు రమణ, సాయిబి, కృష్ణవేణి, ఎం.జ్యోతి, మణి, కవిత, పద్మ, శారద, పాపగంటి కస్తూరి, బంకా రాంబాబు తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను, సర్పంచ్ కమటాల రేణుక తదితరులు పాల్గొన్నారు.




# నేడు సత్తుపల్లికి మంత్రి కేటీఆర్ రాక

## రూ. 120 కోట్ల పనులకు శంకుస్థాపనలు

సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: సత్తుపల్లి మున్సిపాలిటీని యువ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో రూ. 120 కోట్ల అభివద్ధి పనులు మంజూరైయ్యాయి. ఈ అభివృద్ధి పనులకు పట్టణంలో శనివారం రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మాత్యులు కె. తారక రామారావు శనివారం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సత్తుపల్లి కాకర్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరు కానున్నారు. మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసే పనులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులకు వివరించారు. సింగరేణి సంస్థ నిధులు రూ. 35.10 కోట్లతో సింగరేణి డైవర్షన్ రోడ్డు, సుభాష్ చంద్రబోష్ బొమ్మ వద్ద నుండి ఎన్టీఆర్ నగర్‌లోని మెట్ట ఆంజనేయస్వామివారి ఆలయం వరకు 5. 50 కోట్లతో నాలుగు లైన్ల వెడల్పు రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన, చాకలి ఐలమ్మ దోబి ఘాట్ మరియు క్రైస్తవ భవనానికి,



తదితర పనులకు మంత్రి కేటీఆర్ హాజరై శంకుస్థాపనలు చేయనున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. అనంతరం జేవీఆర్ డిగ్రీ కళాశాల, జ్యోతి నిలయం దగ్గరి నుండి ర్యాలీగా కాకర్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకొని సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. పల్లెల్లో ఉండే ప్రజలు పట్టణాలకు వలస వెలుతున్నారని, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని మంత్రి కేటీఆర్ రూ. 100 కోట్లకు పైగా నిధులు సమకూర్చారని జిల్లా కేంద్రంతో సమానంగా నియోజకవర్గ కీర్తి ప్రతిష్టలు పెంచాలని, మంత్రి కేటీఆర్ సెంట్రల్ ఈ నిధులు మంజూరు చేశారని అన్నారు. సిద్దారం రోడ్డు రాజీవ్ నగర్ వరకు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కూడా చేయిస్తున్నట్లు తెలిపారు. పురపాలక చరిత్రలో మిగిలి పోయే విధంగా ఇప్పటికే 100 అడుగులు జాతీయ జెండా, అశోక చక్రం, మహాత్మ గాంధీ విగ్రహం అన్ని హంగులతో పురపాలక భవనాన్ని తదిరతరమైనవి ఏర్పాటు చేసి మున్సిపాలిటీని చరిత్రలో మిగిలే విధంగా పనులు చేపట్టామని ఈ పనులన్నీ టెండర్లు పూర్తయ్యి పనులు కూడా జరుగుతున్నాయని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో 100 పడకల హాస్పిటల్ పనులు జరుగుతున్నాయని, నర్సింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు కూడా మంజూరయ్యాయని త్వరలో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. బుగ్గపాడు ఫుడ్ ఫార్క్‌ను మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగులకు ఉపయోగ పడే విధంగా చర్యలు తీసుకోనున్నామని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని వపణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్య పెట్టేందుకు శంకుస్థాపనలు:డా. మట్టా

సత్తుపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలన రోజు రోజుకు దిగజారుతుందని, ఎన్నికలు వస్తున్నాయని, కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పేరుతో మంత్రి కేటీఆర్ పేరుతో పనుల శంకుస్థాపనకు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్ ఆ పార్టీపై మండి పడ్డారు. సత్తుపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో గుర్తుకు రాని ప్రజలు ఎన్నికలు వుస్తున్నాయని పధకాల పేరుతో మంత్రులను తీసుకొచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సత్తుపల్లి దళిత నియోజకవర్గం అయిన్పటికీ ఇక్కడ దళిత కుటుంబాలు ఎన్నో ఉన్నా దళిత బంధు వారికి అమలు చేయడంలో విఫలమయ్యారని ఎమ్మెల్యే సండ్రపై చలోక్తి విసిరారు. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా



విజయ్ బాబు, మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవిలను మోసం చేసిన మంత్రి కేటీఆర్ నేడు ఏ ముఖం పెట్టుకొని సత్తుపల్లి పర్యటనకు వస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ పైన తెలిపిన నాయకులను ఇబ్బందులకు గురి చేయడం వల్ల వారు ఆ పార్టీ వీడారని ఈ సందర్భంగా మట్టా గుర్తు చేశారు. సత్తుపల్లి మున్సిలప్ పాలన పూర్తి అవినీతి మయంతో ఉందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి అంటూ చేసింది జలగం కుటుంబం, శ్రీమతి రేణుకా చౌదరి, తుమ్మల నాగేశ్వరరావుల వల్లే అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. మార్కెట్ చైర్మన్ పధవి దళిత రిజర్వ్ అయినప్పటికీ ఆ పోస్టును దళితుడికి ఇచ్చి న్యాయం చేయలేక ఖాళీగానే ఉంచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గాదె చెన్నారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మాజీ ఎంపిపి చల్లారి వెంకటేశ్వరరావు, మొరిశెట్టి సాంబశివరావు, బాలాజీ చారి, ప్రభాకర్ చౌదరి, నాగిరెడ్డి, సత్యం బాబు, మాధురి ప్రసాద్, నల్లగట్ల పుల్లయ్య, మోరంపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల కోసం కొనసాగుతున్న ఆందోళనలు

కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త కల్లూరు మండల పరిధిలోని పలు శాఖలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు గత కొన్ని రోజులుగా రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయితీ కార్మికులు, సెకండ్ ఎఎన్ఎంలు కనీస వేతనం రూ. 26 వేలు అమలుచేయాలని, వారి సమస్యలను పరిష్క రించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వానికి కనీస స్పందన లేకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మె వలన పంచాయి తీలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆన్‌లైన్




చేయటం నిలిచిపోవడం ఆశాల సమ్మెతో వైద్యశాఖలో సీజనల్ వ్యాధులు సర్వే, గర్భిణీల సర్వే నమోదు నిలిచిపోవడం, పాఠశాలల్లో వంట కార్మికులు వంట బంద్ చేయటంతో పిల్లలు ఇబ్బంది పడటం, అంగన్‌వాడీల సమ్మెతో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం నిలిచిపోవడం, పంచాయితీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామిని అమలుపరచకపోవడంతో వారు కూడా సమ్మెను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తప్పనిసరిగా పరిష్కారమవుతాయని ఆశ కార్మికులు ఉన్నారు. ఏఐటియూసి, సిఐటియు, స్వచ్ఛంద యూని యన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## కుల, మతంలేని సమ సమాజం కోసం పోరాడుదాం



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త జ్యోతిరావు ఫూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ 150 సంవత్సరాల సందర్భంగా మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ప్రజాపంథా జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ కుల నిర్మూలన మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలని జోతిబాఫూలే సత్యశోధకు సమాజ్ కుషిని ముందుకు తీసుకుపోవాలని, అన్ని రంగాల్లో వివక్షతను అరికట్టాలని, కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించాలని, వారికి ఉద్యోగవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి తదితర వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యను ప్రభుత్వం అందించాలని జ్యోతిరావు ఫూలే సావిత్రిబాయి చూపినటువంటి మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్ల వీరభద్రం, పుల్లమ్మ, మరియమ్మ, జాని, బసవమ్మ, నరసమ్మ, శివమణి పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తల్లాడలో ఆశా వర్కర్ల దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి, దీక్షకు సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఆశాలకు పని భద్రత కల్పించాలని, రూ. 26 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని, వారు డిమాండ్లు నెరవేరే వరకు వారి పోరాటానికి ఐఎఫ్‌టియు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా పాల్గొన్నారు.

## ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం ఇవ్వాలి

కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త నియోజకవర్గ పరిధిలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన సుమారు 1500 మంది దళిత మహిళలతో కల్లూరు ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నియోజకవర్గానికి వచ్చిన 1100 దళితబంధు యూనిట్ల విలువ రూ. 110 కోట్లు అని, నియోజకవర్గానికి చెందిన దళితులకు రూ. 110 కోట్లను చేరకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని విమర్శించారు. మరో 15, 20 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో వారం రోజుల్లోపే నియోజకవర్గానికి వచ్చిన 11 దళిత బంధు యూనిట్లను లబ్ధిదారుల ఎంపిక చేసి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే నియోజకవర్గ దళితులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్లకు నిలయంగా తహాశీల్దార్ కార్యాలయం

## - చెయ్యి తడిపితేనే కదులుతున్న సర్టిఫికెట్లు -అధికారుల అండదండలతో మీ సేవ కేంద్రాల్లో నిలువు దోపిడి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం దరణి ద్వారా రైతుల భూములను సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు పూర్తి అధికారాలు తహాశీల్దార్ కార్యాలయాలకు అప్పగించిన సంగతి తెలిసిందే. కానీ తిరుమలాయపాలెం తహాశీల్దార్ కార్యాలయం ఏజెంట్లకు నిలయంగా మారింది. మధ్యవర్దుల ద్వారా మీ సేవలో రైతులు స్లాబ్ బుక్ చేసుకున్న తర్వాత కూడా ఏజెంట్లు ఉంటేనే భూముల రిజిస్ట్రేషన్‌లు అవుతున్నాయని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం బచ్చోడు హస్నాబాద్ బీరోలు కొక్కిరేణి పిండిప్రోలు, బీరోలు, కాకరవాయి, మాదిరిపురం పలు గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నవి. వాటిని ఎంతో మంది భూ అక్రమ దారులు వందలాది ఎకరాల సొంత భూమి ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని మధ్యవర్తులారా రికార్డులు తార్ మార్ చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా రైతులు పెట్టుబడి అవసరాల నిమిత్తం భూమి తనక



రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెళ్లే తిరుమలాయపాలెం సీఈవో తహాశీల్దార్ కార్యాలయంలో ముడుపులు ఇవ్వాలని, రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రైతులు విశిధ అవసరాల కోసం భూముల వాల్యుయేషన్ సర్టిఫికెట్ కోసం వెయిలలో డబ్బులు వసూలు చేస్తుంటే సమాచారం. తిరుమలాయపాలెం మండలంలో సుమారు 5మీ సేవ కేంద్రాలు ఉండగా ప్రభుత్వం ప్రజలకు సులభంగా సర్టిఫికెట్లు అందించేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు అవినీతికి నిలయంగా మారాయి. ప్రభుత్వం నిర్ణయించిన దానికన్నా ఎక్కువ వసూలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం బీసీ బందు గృహలక్ష్మీ భూముల రిజిస్ట్రేషన్‌లు చేయించుకునేందుకు వచ్చిన ప్రజల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారు. మండలంలో వీటితోపాటు ప్రతి గ్రామంలో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని, వివిధ పార్టీల నాయకులు నిరుద్యోగులు కోరుతున్నారు. బచ్చోడు ఆధార్ సెంటర్ ఇవ్వగా మండల వ్యాప్తంగా ఒకే చోట ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆధార్ తహాశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మీ వెరిఫికేషన్‌లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. వీటన్నింటిపై జిల్లా కలెక్టర్ స్పందించి తహాశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న మధ్యవర్తుల ఆగడాలతో పాటు అదికారులు తీరుపై చర్యలు తీసుకోవాలని రైతులువివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు.

# అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం సత్వరమే తీర్చాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోరం కనకయ్య ప్రధాన అనుచరులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.కామేపల్లి ఐసీడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గత 19 రోజులుగా అంగన్‌వాడి ఉద్యోగులు సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరంను శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావంను వ్యక్తం చేశారు.వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.360 మంది అంగన్‌వాడీ ఉద్యోగులకు స్వయంగా మధ్యాహ్నం అన్నదానం చేశారు.అనంతరం మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ తక్కువ జీతంతో పనిచేస్తున్న అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని కోరారు.రూ.26వేలు ప్రతి నెల చెల్లించి సర్కార్



చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.అంగన్‌వాడీలకు అండగా ఉంటాం అన్నారు.న్యాయమైన కోరికలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిపథకాన్ని ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చెరువ చేయడంలో అంగన్వాడీల పాత్ర ప్రధానమైనదని,వారి ప్రధాన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరుగుతుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హాయాంలో అంగన్వాడీలకు అభివృద్దిలో భాగంగా పెద్దపీట వేయడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చాలీచాలని జీతాలతో ఏళ్ళ తరబడి ఉద్యోగాలు చేస్తున్నారని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అన్ని సదుపాయాలు కల్పించాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, ప్రమాద భీమా క్రింద రూ.5లక్షలు చెల్లించాలని అన్నారు.అంగన్వాడీ సమస్యలపై ఆందోళన చేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం ఇబ్బంది పెట్టకూడదని, దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు షేక్‌ఫత్తే మహమ్మద్, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గికృష్ణ, అంగన్‌వాడీ ఉద్యోగుల ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి, నాగమణి, విజయకుమారి, ఆదిలక్ష్మీ, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు భూక్యా నాగేంద్రబాబు, రవీందర్, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, దొడ్డ వేణు, సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి,బదావత్ శ్రీను, సీఐటీయు, ఏఐటీయుసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడండి

### ఏపీజీవీబీ కామేపల్లి మేనేజర్ మనోజ్

**కామేపల్లి, ప్రభాతవార్త:**

బ్యాంకులో పొందిన రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలని ఏపీజీవీబీ కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ ఖాతాదారులను కోరారు.శుక్రవారం కామేపల్లి ఏపీజీవీబీ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు ప్రాంగణంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖాతాదారులు పొందిన రుణాలు సకాలంలో చెల్లించిన ఎడల రెన్యువల్ చేయించుకోవడం ద్వారా వడ్డీ భారం



తగ్గుతుందని వివరించారు.అదే విధంగా ఖాతాధారుల సంక్షేమం కోసం బ్యాంకులు ఏర్పాటు చేసిన ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ బ్యాంకు మోసాలను ఫోన్ ద్వారా వచ్చే వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ దశల వారీగా అందరికీ వస్తుందని, దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ప్రభుత్వ బ్యాంకు ఆవశ్యకత,పొదుపు భీమా తదితర అంశాలపై సతీష్‌కుమార్ మ్యాజిక్ షోల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణప్రసాద్, క్యాషియర్.వెంకటేశ్వరరెడ్డి, తిరుమల, సిబ్బంది మనోజ్‌కుమార్, కళాజాత సిబ్బంది సతీష్‌కుమార్, సాయికృష్ణ, ఖాతాదారులు పాల్గొన్నారు.

# బాధితుడి వైద్యఖర్చులకు గౌతమీస్ఫూర్తి ఆర్థికసాయం

**అశ్వాపురం,సెప్టెంబర్29,ప్రభాతవార్త.**

మండలకేంద్రంలోని అంబేద్కర్‌కాలనీకి చెందిన ఇరుగు పున్నయ్య ఆరునెలలుగా కడుపునొప్పి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన వైద్యఖరు ్చలకు గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు శుక్రవారం బాధితుడి ఇంటికివెళ్ళి 15వేల రూపాయల నగదును అందజేశారు.నగదు అందజేసినవారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఇ నారాయణరాజు వున్నారు.




## చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ అధినేత, నారా చంద్రబాబునాయుడు పై అక్రమంగా పెట్టిన కేసుల రిమాండ్‌ను తొలగించి వెంటనే విడుదల చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు డిమాండ్ చేసారు. శుక్రవారం జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించిన ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అని, ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు పట్ల టిడిపి శ్రేణులు, తెలుగుదేశం అభిమానులు నిరసనలు తెలపటం లో తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డికి సహకరిస్తున్న కేసిఆర్, కేటిఆర్, బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాటం తప్పక చెబుతారని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, బండారు రాంబాబు, గోగినేని వెంకట సీతారామారావు, రావెళ్ళ వెంకటేశ్వరరావు, తీగ వెంకటేశ్వర్లు, గుండు శ్రీను, వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, నూతక్కి ప్రసాదు, పావులూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

దళితుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పాపెట్ల సత్యనారాయణ తీవ్రంగా ధ్వజమెత్తారు. దళితుల సమస్యల పై నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని ఆయన విమర్శించారు. అక్టోబర్ 4వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న కేవిపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం బైరవునిపల్లి, చెరువుమాధారం, రాయగూడెం, అప్పలనర్సింహపురం గ్రామాల నందు ఆయన సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కేవిపిఎస్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, స్టాలిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రుక్కితండా రికార్డులను తనిఖీ

**కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం రుక్కితండా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయితీకి సంబంధించిన రికార్డులు,రిజిష్టర్లను పరిశీలించి పలు సలహాలు,సూచనలు చేశారు.అనంతరం గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణ పనులను,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ లకావత్ భీమా, పంచాయితీ కార్యదర్శి లావుడ్యా, రాజేష్,సిబ్బంది మేకల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# హరిగోస పడుతున్నాం..



**హరీశ్‌రావుకు అసమ్మతి మొర**

**-20కు పైగా వాహనాలతో హైదరాబాద్‌కు పయనం**

**-100కు పైగా ప్రజాప్రతినిధులతో హరీశ్‌రావు చెంతకు**

**-సొంత పార్టీ నేతలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారంటు ఆవేదన**

**-నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై అసంతృప్తిపై నేరుగా హరీశ్‌రావు దృష్టికి**

**-ఎన్నికల్లో ఎమ్మెల్యేగెలుపునకు ఇబ్బందులు తప్పవంటూ అల్టిమేటం**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు భారాసలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పార్టీలో నెలకొన్న సమన్వయలోపం తదితర ఇబ్బందులన్నింటిని మొసుకుని పురపాలక ఛైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుసమన్వయకమిటీ సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు తదితర ప్రజాప్రతిధులతో కూడిన 100మందిగా పైగా భారీ వాహన శ్రేణితో మంత్రి హరీశ్‌రావుకు విన్నవించేందుకు హైదరాబాద్‌కు పయనమై వెళ్లారు. శుక్రవారం రాత్రి లేదా శనివారం హరీశ్‌రావును కలిసి అసమ్మతి వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా మంత్రికి విన్నవించనున్నారు. నియోజకర్గంలో ఎమ్మెల్యే భర్త తీరుతో పార్టీలో సమన్వయం లోపించిందని దీంతో సొంతపార్టీ ప్రజాప్రతినిధులతో పార్టీ క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తితో విసుగొందుతున్నారనే విషయాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. అంతే కాదు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేసినప్పటికీ ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న అసంతృప్తితో సొంత పార్టీవారే టికెట్‌పై పునరాలోంచాలని లేని పక్షంలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదనే వాదనలను మంత్రికి చెప్పనున్నారు. ఐతే అసమ్మతి సెగను అధిష్టానానికి తగిలేలా ఉండాలనే ఉద్దేశ్యంతోనే పురపాలక ఛైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుసమన్వయకమిటీ సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, ఉద్యమకారులను తదితర 100మందిగా పైగా నేరుగా హరిశ్‌రావుకు చెప్పి మంత్రి ఇచ్చే సమాధానంతో తదుపరి ప్రణాళికలను రూపొందించనున్నట్లు సమాచారం. ఏది ఏమైనా గత కొంత కాలంగా పురపాలకంలో అసమ్మతి సెగ రగులుతుండగానే ఇప్పుడు ఎమ్మెల్యేపై అసమ్మతి తీరుతో ఇల్లెందు నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిందనే చెప్పొచ్చు. వచ్చే జనవరితో పురపాలకం కొలువుతీరి 4 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో అసమ్మతి కౌన్సిలర్లు ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం అంటూ తమ గళాలను వినిపిస్తున్న నేపథ్యంలో ఈ అసమ్మతికి కారణం ఎమ్మెల్యేనే అంటు వస్తున్న వార్తలతో ఇటు పురపాలక ఛైర్మన్ ఏకంగా ఎమ్మెల్యేపైనే అసమ్మతితో ఉన్న వారందరిని సమన్వయం చేసుకుని ఎమ్మెల్యేతో పడుతున్న ఇబ్బందులను నేరుగా మంత్రికి వివరించి అధిష్టానంకు గట్టిగా చెప్పాలనే ఉద్దేశ్యంతోనే హైదరాబాద్‌కు పయనమైనట్లు సమాచారం. ఏది ఏమైనా ఇటు పురపారలక ఛైర్మన్, అటు ఎమ్మెల్యేల వర్గపోరుతో ఇల్లెందు బీఆర్‌ఎస్‌లో అసమ్మతి మంటలు భగ్గుమంటున్నాయనే చెప్పొచ్చు. అంతే కాదు ఇల్లెందు నియోజకవర్గ ఇంఛార్జీగా వచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు సైతం అసమ్మతిని ఎలా చల్లార్చాలా అనే ఆలోచనలో పడటం గమనార్హం అంటూ పార్టీ నేతలో మాట్లాడుకుంటున్నారు.

## రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిధి మార్పు

**రూరల్ ఏసిపి నుండి టౌన్ ఏసిపీలో విలీనం**

**పరిపాలనా సౌలభ్యం అధికార వికేంద్రీకరణ**

**నెరవేరిన మండల ప్రజల చిరకాల వినతి**

**సియం కేసీఆర్ కు పువ్వాడ కృతజ్ఞత**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

పరిపాలనా సౌలభ్యం అధికార వికేంద్రీకరణ ప్రజల భద్రత సేవలను దృష్టిలో పెట్టుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిధి మార్పుచేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయిదేళ్లక్రితం ఖమ్మం అర్బన్ పరిధి విడదీసి కొత్తగా రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఖమ్మం నియోజవర్గ స్వరూపం మొత్తం ఖమ్మం అసెంబ్లీ పరిధిలోనే ఉండాలనే లక్ష్యంతో రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతీసుకోవడంతో ఈ మార్పు అమల్లోకి వచ్చింది. ఖమ్మం రూరల్ ఎసిపి పరిధినుంచి ఖమ్మం టౌన్ ఎసిపి పరిధిలోకి మార్పుచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో వున్న రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ రూరల్ ఎసిపి పరిధిలో ఉండటంతో వ్యయప్రయాసలకోర్చి నియోజకవర్గ పోలీస్ వ్యవస్థ మొత్తం ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని మంత్రి సియం కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి, హోంమంత్రికి, ఐటి మంత్రి కేటీఆర్‌కు రవాణా మంత్రి అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మండల ప్రజల వినతి మంత్రి కృషి నెరవేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి



**-పేదల కల సాకారం చేసే ఆపద్భాంధవుడు**

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్భాంధవుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని జీవో నెం. 58, 59 పట్టాలు,4, 5, 6, 7, 8, 9, 10, 14, 16, 22, 31, 31, 36, 37, 39, 40, 41, 50, 58వ డివిజన్ లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన మంజూరు పత్రాలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఏన్నో ఏండ్ల నాటి పేదల కలలను జీవో 58, 59ల ద్వారా సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్య తరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ



చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. జీవో నెం.58 ద్వారా ప్రజల నుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందజేశాని, జీవో నెం.59 లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ఫీజును తీసుకుని వారి పట్టాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం ఇలాంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వంకు మీరంతా రుణపడి ఉండాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంను కాపాడుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఏమ్మెసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్డీఓ గణేశ్, తహసిల్దార్ స్వామి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో పర్యటించిన హానరబుల్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ న్యూఢిల్లీ ఆల్కా శేఖర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో హానరబుల్ మినిస్ట్రీ ఆఫ్ కోల్, న్యూ డిల్లీ ఆల్కా శేఖర్ శుక్రవారం పర్యటించారు. ఏరియా జీఎం కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం వారు విధి నిర్వహణలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని సోలార్ ప్లాంట్ 3 ఇంక్లైన్, రెస్క్యూ స్టేషన్,



జీకేవోసీ వ్యూ పాయింట్, ఎకో పార్కు, పీవీకే 5 బీ షాఫ్ట్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటుజీఎం కోటిరెడ్డి, జీకేవోసీ పీవో శ్రీరమేష్, పీవీకే ఏజెంట్ రవీందర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

